

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
ఆదివారం | నవంబర్ 05 2023 | www.navatelangana.com

మహేశ్వరం కాంగ్రెస్‌లో.. ముసలం !

- కేఎల్‌ఆర్‌కు పార్టీ టికెట్
- ఇండిపెండెంట్‌గా పారిజాత నామినేషన్
- బీ ఫాం తనకే ఇవ్వాలని పట్టు
- హస్తం ఓటు బ్యాంక్‌కు గండికొట్టే యత్నం
- కాంగ్రెస్ క్యాడర్‌లో గందరగోళ పరిస్థితి

మహేశ్వరం కాంగ్రెస్‌లో ముసలం మొదలైంది. టికెట్ ఆశించి భంగపడ్డ వారు ఇండిపెండెంట్‌గా నామినేషన్ వేస్తున్నారు. దాంతో క్యాడర్‌లో గందరగోళం నెలకొంది. ఇక్కడి నుంచి ఇద్దరు ముగ్గురు టికెట్ ఆశించారు. అయితే పార్టీ అధిష్టానం మాత్రం బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి సబితాఇంద్రారెడ్డికి ధీటైనా అభ్యర్థి కావాలని భావించి కేఎల్ఆర్‌కు టికెట్ కేటాయించింది. దాంతో టికెట్ ఆశించిన బడంగ్‌పేట మేయర్ పారిజాతనర్సింహ్మారెడ్డి తన అసంతృప్తిని మీడియా వేదికగా వెల్లడించారు. తప్పకుండా పోటీలో ఉంటానని స్పష్టం చేశారు. అదే మాటపై శనివారం నామినేషన్ సైతం దాఖలు చేశారు. ఇదే ఇప్పుడు నియోజకవర్గంలో తీవ్ర చర్చనీయాంశముగా మారింది. ఆమె పోటీలో ఉంటే ఓట్లు చీలి ప్రత్యర్థికి లాభం చేకూరే ప్రమాదం ఉందని అధిష్టానం భావిస్తోంది. ఆమెను బుజ్జ గించేందుకు అధిష్టానం పెద్దలు రంగంలోకి దిగినట్టు తెలుస్తోంది.



మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా మహేశ్వరం ఎన్నికల కార్యాలయంలో పారిజాత నరసింహ్మారెడ్డి తరపున నామినేషన్ దాఖలు చేసిన వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, కార్యకర్తలు.

నవతెలంగాణ - రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

మిగతా 2 లో..

రెండో రోజు 13 నామినేషన్లు

- రంగారెడ్డి జిల్లాలో 12, వికారాబాద్ జిల్లాలో ఒకరు దాఖలు

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో రెండో రోజు 13 మంది నామినేషన్లు దాఖలు చేశారు. రంగారెడ్డి జిల్లాలో 12 మంది, వికారాబాద్ జిల్లాలో ఒకరు నామినేషన్ వేశారు. వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహర్‌రెడ్డి నామినేషన్ వేశారు. రంగారెడ్డి జిల్లాలో చేవెళ్ల నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థిగా కాలే యాదయ్య, ఎల్‌బీనగర్ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి, రాజేంద‌ర్‌నగర్ బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి నామినే షన్లు దాఖలు చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలో కాం గ్రెస్ నాయకురాలు చిగురింత పారిజాత నర్సింహ్మారెడ్డి ఇం డిపెం డెంట్‌గా నామినేషన్ దాఖలు వేశారు. బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి దరఖాస్తు చేసుకున్నారు.

రెడిమిక్స్ ప్లాంట్ మిక్సర్‌లో పడి ఇద్దరు కార్మికులు మృతి

- నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలో ఘటన
- కంపెనీ ఎదుట బంధువుల ఆందోళన
- ఫర్నిచర్, అద్దాలు ధ్వంసం వార్త మెయిన్ పేజీలో...
- న్యాయం చేయాలని డిమాండ్



అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరికలు

- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు



నవతెలంగాణ-రాజేంద్రనగర్

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి స్వచ్ఛందంగా బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతు న్నారని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. శనివారం మైలార్‌దేవ్‌పల్లిలోని ఎమ్మెల్యే నివాసంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి తోకల సుధాకర్‌రెడ్డి, బీజేపీ మహిళా నాయకురాలు శరణమ్మ ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం అన్నారు. నియోజకవర్గం బీఆర్ఎస్‌కు కంచుకోట అని, ఇక్కడ ఇతర పార్టీలకు డిపాజిట్లు కూడా రావని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం కేసీఆర్ బడుగు, బలహీన వర్గాల కోసం రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెప్పే మాయ మాటలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. అభివృద్ధిని చేసి చూసి ఓటు వేయాలని కోరారు. పార్టీలో కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకూ తగిన సమయంలో గుర్తింపు లభిస్తుందని హామీ ఇచ్చారు. వెంకటేష్, కాశిగారి యాదగిరి, ముఖిద్, కుమార్, అర్జున్, రాజు, రాఘవేందర్ పాల్గొన్నారు.

విభేదాలు వీడి పార్టీ కోసం పని చేయాలి

- ఏఐసీసీ కార్యదర్శి బోసురాజు
- ఇబ్రహీంపట్నంలో మర్రి అవసరం ఉంది
- భవిష్యత్‌లో సముచిత స్థానం కల్పిస్తాం
- నిరంజన్‌రెడ్డితో సమావేశం

8లో..



ఒంటరిగా వస్తాం.. హ్యాట్రిక్ సాధిస్తాం

- ఎవరితోనూ మా పొత్తులు ఉండవు.. ప్రజలతోనే పొత్తు
- బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం
- శేరిలింగంపల్లి బూత్ కమిటీ సమావేశంలో కేటీఆర్



నవతెలంగాణ-చందానగర్

'రాబోయే ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తాం. తప్పకుండా హ్యాట్రిక్ సాధిస్తాం. మాకు ఎవరితో పొత్తులు ఉండవు. ప్రజలతోనే మా పొత్తు.' అని ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. శనివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం బూత్ కమిటీల సమావేశం మియాపూర్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి కేటీఆర్ హాజరై మాట్లాడారు.. శేరిలింగంపల్లిలో సుమారు 7 లక్షల 20 వేల పైచిలుకు ఓటర్లు ఉన్నారని తెలిపారు. దేశంలోని నియోజకవర్గాల్లో శేరిలింగంపల్లి దేశంలోనే మొదటి ఐదింటిలో ఉందన్నారు. తొమ్మిది ఏండ్లలో రూ.9వేల కోట్లతో శేరిలింగంపల్లి రోడ్లు, ఫ్లైఓవర్‌లు, అండర్ పాస్‌లు అభివృద్ధి చేశామన్నారు. కండ్ల ముందు అభివృద్ధి, పిలిస్తే పలికే మన ముందు ఉండే గాంధీనీ గెలిపించుకోవాలన్నారు. బీఆర్ఎస్ మెనిఫెస్టోను వివరించారు. ఎందరో ప్రముఖులు రజనీకాంత్, సన్నీ డియోల్, లయ, గంగవ్వ తదితరులు హైదరాబాద్ అభివృద్ధినిపొగిడిన విధానాన్ని గుర్తు చేస్తూనే ఇక్కడి ప్రతిపక్ష సన్నాసులకు మాత్రం కనిపించడం లేదని విమర్శించారు. అదే విధంగా ప్రతిపక్ష పార్టీల నుంచి కూకట్‌పల్లి నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థుల ఆస్తులు పెరిగాయని చురకలు అంటించారు. ఒక్క కేసీఆర్‌ను ఓడించేందుకు

మిగతా 2లో...

రెండవ రోజు రెండు నామినేషన్లు

- రాజేంద్రనగర్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి మల్లన్న



నవతెలంగాణ-రాజేందర్‌నగర్

నామినేషన్ ప్రక్రియలో భాగంగా రెండవ రోజు రాజేంద్రనగర్ నియోజకవర్గానికి రెండు నామినేషన్లు దాఖలు అయ్యాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారి మల్లన్న తెలిపారు. బీజేపీ నుంచి తోకల శ్రీనివాసరెడ్డి మొదటి సెట్ నామినేషన్ దాఖలు చేశారు. అదేవిధంగా దేశ్ జనతా పార్టీ నుంచి నవాజ్ నామినేషన్ దాఖలు చేశారని రిటర్నింగ్ అధికారి చెప్పారు. నామినేషన్ ప్రక్రియలోని పత్రాలను పూర్తిగా వివరాలు రాయాలని ఇక్కడ ఖాళీగా వదలకూడదని ఆయన తెలిపారు. వచ్చేవారం నామినేషన్ ప్రక్రియ ఇంకా వేగవంతమయ్యే అవకాశం ఉందని ఆయన అన్నారు. నామినేషన్ ప్రక్రియలో భాగంగా నిర్వహించే ర్యాలీలు, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు.

ఇందిరమ్మ కాలనీలో ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు ఇందిరమ్మ కాలనీలో మంచిరెడ్డి కిషన్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలోనే నియోజకవర్గం అభివృద్ధి చెందిందని నాయకులు పల్లె గోపాల్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మరింత అభివృద్ధి చేసుకునేందుకు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యట్టి లక్ష్మయ్య, లాడే తిరుపతయ్య, మాధవ్, సరిత, కిష్టమ్మ, మాచర్ల వెంకట్రావు, భిక్షపతి, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డి జోలికి వస్తే ఖబర్దర్

- బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు టైగర్ భూమొళ్ళ కృష్ణయ్య



నవతెలంగాణ వికారాబాద్ కలెక్టరేట్

పార్లమెంట్ సభ్యులు డాక్టర్ రంజిత్‌రెడ్డి జోలికి వస్తే ఉరుకునే పరిస్థితి లేదని, తగిన గుణపాఠం చెప్తామని బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు భూమొళ్ళ కృష్ణయ్య కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. ఎంపీ రంజిత్ రెడ్డి మంచి మనసున్న నాయకుడని, అవినీతి మచ్చలేని నాయకుడని, పేద ప్రజలకు, పార్టీలకతీతంగా ఆపదలో ఉన్నవారికి సహాయం చేసే గుణం ఉన్న గొప్ప నాయకుడని తెలిపారు. ఎంపీ రంజిత్‌రెడ్డిపై కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు. శనివారం ఆయన మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్న అలాంటి నాయకుడిపై కాంగ్రెస్ నాయకులు నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఎంపీపై అవినీతి ఆరోపణలు చేయడం అంటే సూర్యునిపై ఉమ్మివేసినట్టేనని విమర్శించారు. వికారాబాద్ నియో జకవర్గ అభివృద్ధిలో ఎంపీ పాత్ర ఉందన్నారు. వికారాబాద్‌లో బీఆర్ఎస్ విజ యం సాధిస్తుందన్నారు. గ్రామగ్రామానా విస్తృతంగా ప్రచారం నిర్వహి స్తున్నట్టు తెలిపారు. ప్రజల నుంచి తమకు విశేష స్పందన వస్తుందన్నారు. ప్రజల్లో ఎంపీపైన ఉన్నా ఆదరణను చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. వికారాబాద్ ఎమ్మెల్యేగా మెతుకు ఆనంద్ భారీ మెజార్టీతో గెలుస్తారని దీమా వ్యక్తం చేశారు.

మహేశ్వరం కాంగ్రెస్‌లో ముసలం..!

(మొదటి పేజీ తరువాయి)

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న మహేశ్వరం నియోజకవర్గంలో అంతర్గత విబేధాలు ఆ పార్టీని కష్టకాలంలోకి నెట్టుతున్నాయి. గత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందిన మంత్రి సబితాఇంద్రారెడ్డి రాష్ట్ర రాజకీయాల్లో చోటు చేసుకున్న పరిణామాల దృష్ట్యా బీఆర్ఎస్‌లో చేరారు. దీంతో జిల్లాలో కాంగ్రెస్‌కు పెద్ద దిక్కులేకుండా పోయింది. ఆ లోటును పూడ్చ డానికి మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డిని కాంగ్రెస్ అధిష్టానం మహేశ్వరం బరిలో నిలిపింది. మొదట తాండూరు నుంచి పోటీ చేసేందుకు సిద్ధమైన లక్ష్మారెడ్డిని.. సబితాఇంద్రారెడ్డి ఢీకొట్టే సమర్థుడని భావించిన అధిష్టానం ఆయనను మహేశ్వరం నుంచి పోటీ చేయాలని ఆదేశించింది. ఆ మేరకు లక్ష్మారెడ్డి మహేశ్వరం నుంచి పోటీ చేసేందుకు సిద్ధమైయ్యారు.

ఇదే ఇప్పుడు పార్టీలో చిచ్చు రేపుతోంది. స్థానికంగా కాంగ్రెస్‌ను అంటిపెట్టుకుని ఉన్న సీనియర్ నాయకులు టికెట్లు ఆశించినప్పటికీ.. అధిష్టానం వారిని బుజ్జగించి లక్ష్మారెడ్డి టికెట్ ప్రకటించింది. దాంతో టికెట్ ఆశించిన వారు తిరుగుబాటు బావుటా ఎగురవేస్తున్నారు.

ఇటీవల బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన బడంగ్‌పేట్ మేయర్ పారిజాత నర్సింహ్మారెడ్డి ఏకంగా తన పోటీలో ఉంటానని మీడియాలో ప్రకటిస్తూ వచ్చారు. ఆ మాటలను నిజయం చేస్తూ శనివారం ఇండిపెండెంట్‌గా నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ బీ ఫాం తనకే ఇవ్వాలని ఆమె పట్టుబడుతున్నారు. ఆమె ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తే కాంగ్రెస్ ఓటు బ్యాంక్‌కు గండిపడే ప్రమాదం ఉంది. క్యాడర్ రెండుగా చీలి అవకాశాలు లేకపోలేదని పార్టీ శ్రేణులు భావిస్తున్నారు. స్థానికంగా నెలకొంటున్న పరిస్థితులు చూసి క్యాడర్‌లో అయోమయం నెలకొంది.

పారిజాతను బుజ్జగించేందుకు అధిష్టానం యత్నం

ఇండిపెండెంట్‌గా పారిజాత నామినేషన్ దాఖలు చేయడంతో కాంగ్రెస్ అధిష్టానం పెద్దలు అప్రమత్తం అయ్యారు. ఆమెను బుజ్జగించేందుకు అధిష్టానం రంగంలో దిగనుందని, స్వయంగా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నట్టు సమాచారం. ఒకట్రెండు రోజుల్లో ఆమెకు నచ్చజెప్పి, నామినేషన్ విత్‌డ్రా చేసుకునేలా చూస్తారని పార్టీ నాయకులు చెబుతున్నారు. పార్టీలో ఎలాంటి అంతర్గత కుమ్ములాట లేకుండా చేసి, అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేసేలా పార్టీ పెద్దలు ప్రయత్నం చేస్తున్నారని ఆ పార్టీ సీనియర్ నాయకులు తెలిపారు.

ఒంటరిగా వస్తాం.. హ్యాట్రిక్ సాధిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి నాయకులు ప్రచారానికి వస్తున్నారన్నారు. రాబోయే 25 రోజులు బాగా కష్టపడి పని చేయాలనీ బూత్ కమిటీ ఇన్‌చార్జిలకు సూచించారు. గాంధీ లాంటి నాయకులు చాలా తక్కువ ఉంటారని చక్కగా పనిచేసే , 360 రోజులు ప్రజా సేవకు పూర్తిగా అంకితమైన గాంధీని అఖండ మెజార్టీతో గెలిపించుకోవాల న్నారు. తొమ్మిది ఎండ్లలో ఎన్నో పనులు ఎమ్మెల్యే గాంధీ అడిగితే చేసి పెట్టానని ఇప్పుడు తన ముందు ఉంచిన లింగంపల్లి అండర్ పాస్, మైనార్టీలకు పంక్షన్ హాల్, రెసిడెన్షియల్ స్కూల్, డిగ్రీ కాలేజీ, బీసీ బాలుర, బాలికల హాస్టల్స్, మహిళ భవనాలు, జర్నలిస్టులకు ఇండ్లు కట్టించే బాధ్యత గెలిచిన తర్వాత తాను తీసుకుంటానన్నారు. గుణవంతుడు, పనిమంతుడు అయిన గాంధీనీ ఎమ్మెల్యేగా రికార్డ్ స్థాయిలో గెలిపించి శాసనసభకు పంపాలని కోరారు. ఈ సమావేశంలో శేరిలింగంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి అరికపూడి గాంధీ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి జపంతో బీఆర్ఎస్ సర్కారు కొత్త నాటకం

- అభివృద్ధి ఎక్కడ చేశారో చెప్పాలి
- ఎమ్మెల్యే నిధులపై చర్చకు రండి
- ఓట్లకొచ్చే బీఆర్ఎస్ నేతలను నిలదీయాలి
- కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్దపులి కృష్ణ



నవతెలంగాణ-గండిపేట్

అభివృద్ధి జపంతో ఓట్ల కోసం బీఆర్ఎస్ కొత్త నాటకం ఆడుతోందని నార్సింగి మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్దపుల్లి కిషన్(కృష్ణ), మాజీ సర్పంచ్ మన్నే గండయ్య ఆరోపించారు. శనివారం నార్సింగిలోని ఖానాపూర్ గ్రామంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ హయంలో చేసిందేమీ లేదన్నారు. కేసీఆర్ సర్కారు చేస్తున్న మోసాలను, వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో నార్సింగి కౌన్సిలర్ల నిధులు తప్ప ఎమ్మెల్యే నిధులు ఎక్కడ ఖర్చు చేయలేదన్నారు. ఎమ్మెల్యే నిధులను ఎక్కడ కేటాయించారో చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఖానాపూర్‌లో పేదలకు 60 గజాల ఇండ్ల పట్టాలు ఇవ్వకుండా కోట్ల రూపాయాలకు వేలం పాట వేస్తూ అమ్ముకుంటోందన్నారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించిందని గుర్తు చేశారు. ఓట్ల కోసం వచ్చే బీఆర్ఎస్ నాయకులను నిలదీయాలన్నారు. మరోసారి మోసగించే ప్రయత్నం చేసి గద్దెనెక్కెందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో నాయకులు నరేందర్, శ్రీనివాస్‌గౌడ్, స్వామిదాస్, యాదయ్య, సత్యనారాయణ, గణేష్, శ్రీకాంత్‌గౌడ్, ఉపేందర్, మహేష్, అర్జున్, నాగరాజు, శంకర్, మల్లేష్, శ్రీధర్, శ్రీనివాస్, రామకృష్ణారెడ్డి, భిక్షపతి, కరుణకర్ పాల్గొన్నారు.



ఓట్ల ముచ్చట్లు

ఎన్నికల పోరు

ఎన్నికల పోరు
ప్రచార జోరు
గతాన్ని మరువకు 'ఓటరు'
తప్పక చూడాలి నాయకుడి తీరు
హామీలు నీటి రాతలు
తీరనివి నీ వ్యథలు
అభివృద్ధికి ఇచ్చిన నిధులు
మరవొద్దు చెల్లించిన పన్నులు
మనోడు కానక్కర లేదు
ప్రజలకు మంచి చేస్తే చాలు
పార్టీ హెూదా అక్కర లేదు
పేదల మనిషి అయితే చాలు
దొంగ చాటున ఇచ్చే మందు, డబ్బు
వాడు ఏపాటోడే
చెప్పకనే చెబుతున్నాడు
జాలి అక్కరలేదు
మన ఖ్యాతి పెంచేటోడే మేలు
దయ అక్కరలేదు అసెంబ్లీలా
మన గొంతు ఎత్తేటోడు చాలు
ఓటరు జర సోచాయించు..
దొంగ నాయకుల మీద 'ఓటు'తో
విజయం సాధించు...

- ఏ.రచన

'శేరిలింగంపల్లిలో భారీ మెజారిటీతో గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తాం'



నవతెలంగాణ-చందానగర్

శేరిలింగంపల్లిలో భారీ మెజారిటీతో గెలిచి, గులాబీ జెండా ఎగురవేస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరికపూడి గాంధీ సతీమణి అరికపూడి శ్యామలదేవి గాంధీ అన్నారు. శనివారం హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని మైత్రినగర్ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గాంధీని మరోసారి గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. ఈ సందర్భంగ ఆమె మాట్లాడుతూ ఆరెకపూడి గాంధీ అభివృద్ధి, సంక్షేమం అనే నినాదంతో రూ.9 వేల కోట్ల నిధులతో శేరిలింగంపల్లిని అన్నిరంగాల్లో ముందు వరుసలో నిలిపారని అ న్నారు. బీఆర్ఎస్‌తోనే పేదలకు మేలు జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ మెని ఫెస్టో అన్నిరం గాల్లో న్యాయం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం అసెంబ్లీకి పోటీ చేస్తున్న

- హస్తినాపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ రమావత్ పద్మనాయక్



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్టు బీఆర్ఎస్ నాయకు రాలు హస్తినాపురం మాజీ కార్పొరేటర్ రమావత్ పద్మానాయక్ తెలిపారు. ఇబ్రహీంపట్నంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడు తూ.. ఇబ్రహీంపట్నం ఎన్నికల రిటర్నింగ్ అధికారి నుంచి నామినేషన్ పత్రం తీసుకున్నట్టు చెప్పారు. ఈ నెల 9న తన నామినేషన్ దాఖలు చేయనున్నట్టు ప్రకటించారు. ఆమె ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్నారు. 2014లో ఆర్‌జేడీ నుంచి పోటీ చేసినట్లు చెప్పారు. అదే విధంగా 2016లో హస్తినాపురం కార్పొరేటర్‌గా బీఆర్ఎస్ అవకాశం ఇచ్చిందన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఓటమిపాలయ్యారు. అయితే బీఆర్ఎస్ నాయకురాలిగా ఉన్న తను ఇబ్రహీంపట్నం ఎన్నికల బరిలో నిలవడానికి బలమైన కారణాలున్నాయని చెప్పారు. ఈ నెల 9న నామినేషన్ వేస్తున్నట్టు చెప్పారు. ఇక్కడ పోటీ చేయడానికి గల కారణాలను ఆ రోజు ప్రకటిస్తానన్నారు.

కమ్యూనిస్టులు లేని శాసనసభ దేవుడు లేని దేవాలయం లాంటిది..

- సమస్యలు పరిష్కరించడం కమ్యూనిస్టులతోనే సాధ్యం
- ప్రతి ఓటరూ సుత్తి కొడవలి గుర్తుకు ఓటేసి, సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించాలి
- సీపీఐ(ఎం) జపాల్ గ్రామ కమిటీ సభ్యులు నోముల కృష్ణ

నవతెలంగాణ-మంచాల



కమ్యూనిస్టులు లేని శాసనసభ దేవుడు లేని దేవాలయం లాంటిదనీ, ప్రజా సమస్యలు పరిష్కారాం కావాలంటే, కమ్యూ నిస్టులతోనే సాధ్యమవుతుందని సీపీఐ(ఎం) జపాల్ గ్రామ కమిటీ సభ్యులు నోముల కృష్ణ అన్నారు. శనివారం మండల పరిధిలోని జపాల్ గ్రామంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ శాసనసభ సమావేశాల్లో ప్రజా సమస్యలపై చర్చ జరగాలన్నా, సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయాలన్నా, శాసన సభలో కమ్యునిస్టు ఎమ్మెల్యేల ప్రాధాన్యత చాలా అవసరమన్నారు. సీపీఐ(ఎం) ఎమ్మెల్యేలు శాసనసభలో ఉన్నప్పుడూ, సమావేశాల్లో ప్రతి అంశంపై చర్చించే వారని, సమస్య పరిష్కారానికి కృషి చేసేవారని తెలిపారు. కమ్యునిస్టు ఎమ్మెల్యేలు ఉన్న కాలంలోనే ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అన్ని రకాలుగా అభివృద్ధి చెందిందని అన్నారు. కావున రానున్న రోజుల్లో శాసనసభలో ప్రజా సమస్యలు పరిష్కారం కావాలన్న, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలన్నా, ఇబ్రహీంపట్నం నియోజక ఓటర్లు అందరు మీ ఓటును సుత్తి కొడవలి గుర్తుకు ఓటు వేసి కమ్యునిస్టు ఎమ్మెల్యేను అసెంబ్లీకి పంపడంలో భాగస్వాములు కావాలని కోరారు.

కాంగ్రెస్‌లోకి వలసలు

- కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కేఎల్.ఆర్



పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానిస్తున్న కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-కందుకూరు

మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం సార్ల రావులపల్లి తండా నుంచి మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి , ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ శీనునాయక్ ఆధ్వర్యంలో శనివారం బీజేపీ నుంచి పెద్ద ఎత్తున యువకులు చేరారు. కేఎల్ఆర్ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గం అభ్యర్థి కిచెన్న గారి లక్ష్మారెడ్డి వారికి కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జరుపుల రవి, జరుపుల భీమా నాయక్, విస్లావత్ జగన్ , జతవత్ శీను,హరినాథ్, రామ్, జటావత్ రవి, జటావత్ గోపి, జటావత్ శీను విస్లావత్ బలరాం, విస్లావత్ లక్ష్మణ్ ,ఇస్లావత్ కుమార్ ,విస్లావత్ గంగారాం, పాల్గొన్నారు.

వికలాంగులకు బీఆర్ఎస్ కొండంత భరోసా





- కల్వకుర్తి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్

నవతెలంగాణ-ఆమనగల్

వికలాంగులకు బీఆర్ఎస్ ప్రభుత్వం కొండంత అండగా ఉంటుందని అసెంబ్లీ కల్వకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ అన్నారు. ఆమనగల్ పట్టణంలో శనివారం వికలాంగులకు నెట్‌వర్క్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా ఆత్మీయ సమ్మేళన సమావేశం నిర్వహించారు. స్థానిక ఆలేటి నారాయణ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జైపాల్ యాదవ్ హాజరయ్యారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. నెట్ వర్క్ జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జున్ తదితరులు మాట్లాడారు. జైపాల్ యాదవ్‌కు మద్దతుగా నిలిచి ఆయనను భారీ మెజారిటీతో గెలిపించాలని సూచించారు. ఈ సమావేశంలో బంజారా వికలాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమేష్ నాయక్, ఉపాధ్యక్షులు శ్రీను నాయక్, జిల్లా అధ్యక్షులు వాలి నాయక్, ఆయా మండలాల నాయకులు శ్రీశైలం, చెన్నకేశవులు, మల్లేష్, వెంకటయ్య, సురేష్ నాయక్, శంకర్ నాయక్, శ్రీను, ఏఎంసీ చైర్మెన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మెన్ తోట గిరి యాదవ్, బీఆర్ఎస్ అధ్యక్షులు పొనుగోటి అర్జున్ రావు, నేనావత్ పత్య నాయక్, రాంనుంతల సర్పంచ్ సోనా శ్రీను నాయక్, నాయకులు చుక్క నిరంజన్ గౌడ్, సయ్యద్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

-కేటీఆర్ సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమనగల్ పట్టణంలో ఆదివారం నిర్వహించనున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ సభ ఏర్పాట్లను శనివారం స్థానిక నాయకులతో కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహిస్తున్న కేటీఆర్ బహిరంగ సభలో నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మెన్ తోట గిరి యాదవ్, బీఆర్ఎస్ అధ్యక్షులు నేనావత్ పత్య నాయక్, ఎంపీటీసీ సభ్యులు దోనాదుల కుమార్, సర్పంచ్లు సోనా శ్రీను నాయక్, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు నిట్ట నారాయణ, కౌన్సిలర్ కమటం రాధమ్మ వెంకటయ్య, నాయకులు సయ్యద్ ఖలీల్, వస్పుల సాయిలు, ఎంగలి రఘు, నాగిళ్ళ జగన్, పురుషోత్తం, శివకుమార్, వస్పుల రంజిత్ పాల్గొన్నారు.

సబితమ్మ సహకారంతో నేదునూరులో కోట్లాది అభివృద్ధి పనులు

- జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



నవతెలంగాణ-కందుకూరు

నేదునూరు గ్రామంలో మంత్రి సబితాఇంద్రారెడ్డి కృషితోనే వందల కోట్లది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టారనీ, మరో మారు మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితమ్మకు ఓటేసి, కారును గెలిపిద్దామని గ్రామస్తులకు పిలుపునిచ్చారు. కందుకూరు మండల నేదునూరు గ్రామంలో శనివారం ఆ గ్రామ సర్పంచ్ కాసుల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి సబితమ్మకు ఓటు వేయాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేదునూరు గేటు నుండి పులిమామిడి గ్రామం వరకు సబితమ్మ కృషితోనే బీటీరోడ్డు, హనుమాన్ దేవాలయం నుంచి డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్, జగ్గీజీవన్‌రాంల విగ్రహాల వరకు సీసీరోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్టు చెప్పారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణ పనులు, సీసీరోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్టు వివరించారు. అనుబంధ గ్రామమైన మాన్యగూడ గ్రామంలో అన్ని వాడలలో అండర్ గ్రౌండ్ డ్రయినేజీలతో సీసీరోడ్డు నిర్మించినట్టు తెలిపారు. మాన్యగూడ గ్రామం నుండి రావిచెడు, మాదారం, మురళి నగర్ గ్రామాల వరకు రోడ్డు నిర్మాణం కోసం మంత్రి సబితా ఇంద్రారెడ్డి నిధులు మంజూరు చేశారని ఎన్నికలు ముగిశాక పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. కేకే బస్తీలో వాడవాడలో సీసీరోడ్డు నిర్మిస్తున్నట్టు చెప్పారు. పెద్ద గ్రామ పంచాయతీ అయినందువల్ల మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధికి బాట వేస్తామన్నారు. ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టిన సబితమ్మను ముచ్చటగా మూడవసారి శాసనసభ్యురాలుగా గెలుపొందడానికి కారు గుర్తుకే ఓటు వేసి, మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ ఎన్నికల ఇన్‌చార్జి వెంకటేష్ గౌడ్, రైతు బంధు మండల అధ్యక్షులు సోలిపేట అమరేందర్ రెడ్డి, డైరెక్టర్ సాదా పాండురంగారెడ్డి, నాయకులు మేఘనాథ్ రెడ్డి, ఆనెగౌని పాండుగౌడ్, మాజీ సర్పంచ్ ఢిల్లీ శ్రీధర్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు పరికిటి మనోహర్, మాజీ ఎంపీటీసీ ఉన్ని వెంకటయ్య, వార్డు సభ్యులు మత్తస్ రెడ్డి, దేవాలయ కమిటీ మెంబర్ మర్ల అంజయ్య, నాయకులు మిద్దె గణేష్, నల్లీ శ్రీధర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సబితమ్మను అధిక మెజార్టీతో గెలిపించాలి

- మహేశ్వరం మార్కెటింగ్ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి



నవతెలంగాణ-కందుకూరు

మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితమ్మకు అధిక ఓట్లు వేసి, మెజార్టీతో గెలిపించాలని మహేశ్వరం మార్కెటింగ్ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి అన్నారు. కందుకూరు మండల మీర్ ఖాన్‌పేట గ్రామంలో శనివారం కారు గుర్తుకు ఓటేయాలని సబితమ్మను గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గడప, గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి సబితాఇంద్రారెడ్డి ఈ ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని వివరించారు. ఆమెను గెలిపిస్తే కందుకూరు మండలంలో మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మన్నే జయేందర్, సర్పంచ్ జ్యోతి శేఖర్, ఎంపీటీసీ రాములు, నియోజకవర్గ ఉపాధ్యక్షులు లక్ష్మినరసింహారెడ్డి, సర్పంచ్ రామచంద్రారెడ్డి, జిట్టే రాజేందర్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు శివచారి, నాయకులు చిర్ర సాయిలు, డైరెక్టర్ పొట్టి ఆనందు, కాకి నరసింహ, పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాలలో సరస్వతి మాత విగ్రహ ప్రతిష్ఠాపన



నవతెలంగాణ కందుకూరు

1995-96 పదవ తరగతి బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు కందుకూరు ఉన్నత పాఠశాలలో శనివారం వైభవంగా సరస్వతి మాత విగ్ర హ ప్రతిష్టాపన కార్యాక్రమం ఘనంగా నిర్వహించారు. 1995-96 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ముందుకొచ్చి సరస్వతీ మాత విగ్రహం ఏర్పాటు చేశారు. వేద పండితుడు అజయ్ శర్మ ఆధ్వర్యంలో హెూమ పూజలతో పాటు అమ్మ వారికి వాయు ప్రతిష్ట పూజలు చేశారు. పాఠశాల ప్రాంగణం ప్రస్తుత, పూర్వ విద్యార్థులతో వేద మంత్రోచరణాల మధ్య భక్తి పరవశంతో మునిగి పోయారు. ఈ కార్యక్రమంలో పూర్వ ప్రధానో పాధ్యాయులు గోపాలకృష్ణా, వెంకటేశం, పెంటారెడ్డి, సుదర్శన్, ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు అంజయ్య కవిత , మురళి, మోహన్ చారి, భూమిరెడ్డి, యాదగిరి, జైపాల్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, అజయ్ రెడ్డి, బి.ఎలారెడ్డి, జి. ఎల్లారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నవీన్, హరి కిషన్‌రెడ్డి, శ్రీరాముల, జ్యోతి, నీరజా, వనజ, కల్పన , అశోక్, సత్య నారాయణ, వెంకట్ స్వామి, రాఘవులు యాదగిరి, శ్రీను రవి,మహేందర్ ,అంజయ్య, నర్సింహ, పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ బహిరంగ సభకు తరలాలి

- బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు, నాగిల్ల సర్పంచ్ బొజ్జ రమేష్‌రెడ్డి



నవతెలంగాణ-మాడ్గుల

నేడు ఆమనగల్లు పట్టణ కేంద్రంలో నిర్వహించనున్న బీఆర్ఎస్ బహిరంగ సభకు మండలం నుంచి బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు, నాగిళ్ల సర్పంచ్ బొజ్జ రమేష్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సభ ఉదయం 11:00 గంటలకి ఆమనగల్ పట్టణ కేంద్రంలో నిర్వహించే సభకు ఐటీ శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు హాజరవుతున్నట్టు తెలిపారు. మండలం నుండి 10వేల మందికి తగ్గకుండా తరలిరావాలని కోరారు.

మృతుని కుటుంబానికి సర్పంచ్ ఆర్థికసాయం

నవతెలంగాణ-ఆమనగల్

కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన గాజుల శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతు మతి చెందాడు. విషయం తెలుసుకున్న సర్పంచ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మీ నరసింహారెడ్డి శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి తన వంతు తక్షణ సహాయంగా వారికి రూ.5వేలు ఆర్థికసాయాన్ని అందజేశారు. అంతకు ముందు ఆయన శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్, కొమురయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
ఆదివారం | నవంబర్ 05 2023 | www.navatelangana.com

కాంగ్రెస్ మాయ మాటలకు మోసపోకండి

మున్సిపల్ చైర్మెన్ కొందూటి నరేందర్



నవతెలంగాణ-షాద్‌నగర్

కాంగ్రెస్ మాయ మాటలకు ప్రజలు మోసపోవద్దనీ, వారు ప్రజలను అనేక ప్రలోభాలకు గురి చేస్తుందని మున్సిపల్ చైర్మెన్ కొందూటి నరేందర్ అన్నారు. శనివారం షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 13,14 వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారని వివ రించారు. మరొక్కసారి ఎమ్మెల్యేగా అంజయ్య యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కానుగు అనంతయ్య, బచ్చలి నర్సింహా, నాయకులు గాదె సుధాకర్, యాదగిరి, మొగులయ్యా, శ్రీశైలం, రాజు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి సబితమ్మకు ఓటేద్దాం

- మాజీ ఎంపీపీ వట్నాల శోభాఈశ్వర్ గౌడ్



నవతెలంగాణ-కందుకూరు

మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి సబితమ్మకు ఓటేద్దాం గిరిజన తండాల అభివృద్ధికి బంగారు బాట వేద్దామని మాజీ ఎంపీపీ వట్నాల శోభాఈశ్వర్ గౌడ్ అన్నారు. శనివారం కందుకూరు మండల పులిమామిడి, పెద్దమ్మ తండా, దావూద్ కూడాతండా, పోచమ్మ తండాలలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి గెలవాలని ఆమెకే ఓటు వేయాలని గిరిజన మహిళల పంట పొలాలలో సబితమ్మ బొమ్మతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివద్ధికి మారుపేరు సబితమ్మ అన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్టు వివరించారు. సంక్షేమం, అభివృద్ధి నినాదంతో ముం దుకు వెళ్లుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితమ్మను అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యే గెలవాలని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు



నవతెలంగాణ-శంకర్‌పల్లి

చేవెళ్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే గెలవాలని శనివారం కొండాకల్ గ్రామంలో ఉర్సు సందర్భంగా దర్గా లో బీఆర్ఎస్ మైనార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ ఫయుమ్, నాయకులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నాయ కులు సిరస్ గారి శ్రీనివాస్ రెడ్డి, రాజకుమార్, హబీబ్, వెంకట్ రెడ్డి రఘునందన్ రెడ్డి, మత పెద్దలు, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని శనివారం గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మెన్ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ సమక్షంలో సీనియర్ నాయకుడు నక్క మోహన్ బీఆర్ ఎస్ పార్టీలో ఆహ్వానించి, గులాబీ కండువా కప్పి, పార్టీలోకి చేర్చు కున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ గెలుపు కోసం కారు గుర్తుకు ఓటు వేయాలని ముమ్మరంగా ప్రచారం చేపట్టాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి సర్పంచ్ లలిత జ్యోత్తయ్య, ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లపురం శ్రీనివాస్‌రెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోపాల్‌నాయక్, సింగల్ విండో డైరెక్టర్ శేఖర్ యాదవ్, సర్పంచ్ హైమావతి రమేష్, కో-ఆప్షన్ ఇమ్రాన్, ఎల్లయ్య, అశోక్ గౌడ్, వివిధ సర్పం చులు హైమావతి రామస్వామి, చంద్రయ్య, లక్ష్మణ్ నాయక్, ఉప సర్పంచ్ నరేష్ రాజు, తిరుపతయ్య గౌడ్ , కిషన్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి





- యువతకు ఉద్యోగాలు కల్పిచండలో బీఆర్ఎస్ విఫలం
- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటి పథకాలు అమలు చేస్తాం
- టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి
- పలువురు పార్టీలోకి చేరికలు

నవతెలంగాణ-షాబాద్

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం షాబాద్ మండల పరిధిలోని మద్దూర్, సోలిపేట్, కక్కులూర్ గ్రామా లకు చెందిన 300 మంది బీఆర్ఎస్ నాయకులు టీపీ సీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అనుకూల పవనాలు వీస్తున్నాయని, పార్టీ గెలుపె లక్ష్యంగా ప్రతి కార్యకర్తా కృషి చేయాలన్నారు. బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ సైనికులు గడప గడపకు తీసుకువెళ్లి, పార్టీ గెలుపునకు పాటు పడాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందన్నారు. గత తొమ్మిదేండ్లుగా నిరుద్యో గులకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేకపోయిందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలను పకడ్బందీగా అమలు చేస్తామన్నారు. మండల పరిధిలోని మద్దూర్ గ్రామ సర్పంచ్ నరేందర్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ రాంరెడ్డి, సోలిపేట్ మాజీ సర్పంచ్ జనార్ధన్‌రెడ్డి, మద్దూర్ ఉపసర్పంచ్ రవినాయక్, వార్డు మెంబర్లు విఘ్నేష్ గౌడ్, రమేష్, బాల్‌రాజ్, రాములు, జంగయ్య, మద్దూర్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సుధాకర్ గౌడ్, సోలిపేట్ మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి విఠల్, సీనియర్ నాయకులు రాజేందర్‌రెడ్డి, నరేందర్, నర్సింహారెడ్డి, చాంద్ - పాష, అన్వర్, జాఫర్, ప్రభాకరాచారి, వెంకన్నగారి లక్ష్మారెడ్డి, కృష్ణ, గోపాల్, షాబాద్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దండు రాహుల్‌గుప్తా వారి అనుచరులతో పీసీసీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, కార్యదర్శులు సురేందర్ రెడ్డి, రాంరెడ్డి, పార్టీమండల అధ్యక్షుడు చంద్రశేఖర్, నాయకులు శేఖర్, ఆంజనేయులు, సుభాష్‌రెడ్డి, శ్రీరాంరెడ్డి, గౌరీశ్వర్, వెంకట్ రెడ్డి, భరత్, సత్యం, ప్రభాకర్‌రెడ్డి, గణేష్ ఉన్నారు. గౌడ్, రవీందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కరెంటుపై దుష్ప్రచారం నమ్మొద్దు

- ఉచిత కరెంటు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే
- ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్



నవతెలంగాణ-షాద్‌నగర్

అధికార బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ అధికారంలో కొస్తే కరెంటు కష్టాలే అంటూ చేస్తున్న అసత్య ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దని వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటును ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దేనని షాద్ నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ అన్నారు. శని వారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని కాశిరెడ్డి గూడా, చింతగూడ, కుందేలు కుంట, నేరెళ్ల చెరువు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండలాధ్యక్షులు చల్లా శ్రీకాంత్‌రెడ్డి, జడ్పీటీసీ వెంకట్రాంరెడ్డి ఆయా గ్రామాల పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాశిరెడ్డిగూడ గ్రామ కమిటీ అధ్యక్షులు పబ్బతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి వీర్లపల్లి శంకర్ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ఓటమి భయంతో కాంగ్రెస్‌పై తప్పుడు ప్రచారం మొదలు పెట్టిందని విమర్శించారు. తొమ్మిదేండ్లు అధికారం ఇస్తే ప్రజలను నమ్మించి మోసం చేశారనీ, దీంతో తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్‌ను నమ్మె పరిస్థితి లేదన్నారు. పేదవారికీ రేషన్ కార్డులు, ఇండ్లు ఇవ్వలేదన్నారు. బీఆర్ఎస్‌తో పేద ప్రజలకు ఒరిగిందేమి లేదని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనపై ప్రజలు అసం తృప్తితో ఉన్నారనీ, కాంగ్రెస్ వైపు ప్రజలంతా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పాలనను ప్రజలు కోరుకుంటున్నారని, ఆరు గ్యారంటీ పథకాలతో ప్రజల్లోకి వెళ్తున్నామని వివ రించారు. కాంగ్రెస్ అధి కారంలోకి వచ్చిన వెంటనే సిలిం డర్ రూ.5 వందలకే అందించి, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని వివరించారు. అందరికి నాణ్యమైన వైద్యం అందజేస్తామని, గృహలక్ష్మి పథకం కింద ఇల్లు నిర్మించు కునే వారికి ఆరు లక్షల ఆర్థిక సహాయం చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాల్ రాజ్ గౌడ్, ముబారక్,ఉప సర్పంచ్ రాజేందర్ రెడ్డి,శ్రీశైలం యాదవ్, నంద రాజు, సంతోష్ కుమార్,శ్రీధర్ గౌడ్,రాజు, యాదయ్య,నర్సింహ రెడ్డి, మల్లారెడ్డి, సత్య ప్రకాష్ రెడ్డి,శంకరయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను మరోసారి ఆదరించండి

- బీఆర్ఎస్ శంకర్‌పల్లి మండల అధ్యక్షులు కావలి గోపాల్

నవతెలంగాణ-శంకర్‌పల్లి

మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆదరించాలని బీఆర్ఎస్ శంకర్‌పల్లి మండల అధ్యక్షులు కావలి గోపాల్ చేరిగూడ గ్రామ సర్పంచ్ సత్యనారాయణ, ఉపసర్పంచ్ ఇంద్రసేనారెడ్డిలు అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని చేరిగూడ గ్రామంలో ఇంటిం టి ప్రచారం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో నాయకులు సొసైటీ చైర్మన్ శశిధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాపారావు, గోపాల్ రెడ్డి, రఘునందన్ రెడ్డి, సురేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
వికారాబాద్
ఆదివారం | నవంబర్ 05 2023 | www.navatelangana.com



కొడంగల్‌లో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-కొడంగల్

కొడంగల్ శాసనసభ స్థానానికి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పట్నం నరేందర్ రెడ్డి విజయాన్ని కోరుతూ శనివారం కొడంగల్ మున్సిపల్‌లోని 8వ వార్డులో వీధుల్లో కలియ తిరుగుతూ ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులను ఓటర్లకు వివరించి తమదైన శైలిలో ఓట్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్, మాజీ సర్పంచ్ రమేష్ బాబు, యు. రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

గులాబీమయమైన తాండూరు పట్టణం

- తాండూరులో బీఆర్ఎస్ యువ ప్రభంజనం సభ సక్సెస్
- రోహిత్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయం
- మంత్రి పట్నం మహేందర్ రెడ్డి
- రానున్న రోజుల్లో 40శాతం యువతకే ప్రాధాన్యం
- ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి





నవతెలంగాణ-తాండూరు

తాండూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని రాష్ట్ర మంత్రి మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం తాండూరు పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో యువత ప్రభంజనం సభా కార్యక్రమాన్ని నిర్వహించారు. తాండూరు నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి వేలాది మంది యువత ప్రభంజనం సభా కార్యక్రమానికి తరలివచ్చారు. ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ..ఎన్నికల కోసం తాండూర్‌కు వచ్చిన కొత్త బిచ్చగాళ్లకు తాండూరు తడాఖా చూపించాలన్నారు. తాండూరు నియోజకవర్గంలో మనోహర్ రెడ్డి ఏం సేవ చేశారని ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. తాండూర్ నుంచి ప్రజలకు అన్నం పెట్టారా మొక్క నాటారా తాండూరుకు మనోహర్‌రెడ్డి చేసింది ఏమిటన్నారు. తాండూరులో సీఎం కేసీఆర్ సహకారంతో రూ.1680 కోట్లతో తాను అభివృద్ధి కార్యక్రమాలు చేశారని గుర్తుచేశారు. తనకు యువతే ఎమ్మెల్యే పదవి కట్టబెట్టిందని తాండూరు యువత రుణం తీర్చుకుంటానన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ ఇబ్బందులకు గురైన గతంలో తనను వీడ లేదన్నారు. ఆర్.కృష్ణయ్య కుమారుడు డాక్టర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ..ఎమ్మెల్యే రోహిత్‌లో 'మా నాన్న కనిపిస్తున్నాడని అపరచాణక్యుడు రోహిత్‌కు బీసీ సంఘం పూర్తి మద్దతు ఉంటుందని' అన్నారు. కార్యక్రమంలో యువజన విభాగం నాయ కులు కార్యకర్తలు అభిమానులు యువకులు తదితరులున్నారు.

బీఆర్ఎస్‌లో యువతకే ప్రాధాన్యత



- మండలాధ్యక్షులు కోహిర్ శ్రీనివాస్
- యువ గర్జన మహాసభకు తరలిన యువనేతలు

నవతెలంగాణ-పెద్దేముల్

బీఆర్ఎస్‌లో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి యువతకి మొదటి ప్రాధాన్యత కల్పిస్తున్నారని మండలాధ్యక్షులు కోహిర్ శ్రీనివాస్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో మండలాధ్యక్షుడు కోహిర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తాండూర్ పట్టణంలో యువగర్జన మహాసభకు భారీ సంఖ్యలో బైక్ ర్యాలీతో తరలి వెళ్లారు. ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర ఏర్పడ్డ తర్వాత సీఎం కేసీఆర్ యువతకే అన్ని రంగాల్లో మొదటి ప్రాధాన్యత కల్పిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల యువనేత కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వద్దు బీఆర్ఎస్ పాలన ముద్దు

- ఖాళీ బిందెలతో నిరసన తెలిపే మహిళలు నేడు పూల వర్షంతో స్వాగతం
- వికారాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్



నవతెలంగాణ-మర్పల్లి

రైతుబంధు లాగోడి పైసలు ఆపే రాబందుల కాంగ్రెస్ పాలన వద్దు కేసీఆర్ సంక్షేమ పాలనే ముద్దు అని వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. మండలంలోని పిల్లిగుండ్ల, గుండ్లమర్పల్లి, నర్సాపూర్‌లో శనివారం జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కేసీఆర్ ప్రభుత్వం రైతు బీమా, రైతుబంధు వంటి సంక్షేమ పథకాలను ప్రవేశ పెడితే కాంగ్రెసు రాబందులు వాటిని అడ్డుకుంటున్నాయని ఆయన ఆరోపించారు. భగీరథ నీటితో మహిళల గోస తీర్చిన గులాబీ పార్టీని గుండెల్లో పెట్టుకొని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గతంలో నాయకులు పల్లెల్లోకి వస్తే ఖాళీ బిందెలతో నిరసన తెలిపే వారని నేడు అదే మహిళలు బీఆర్ఎస్ నాయకులకు పూల వర్షం కురిపిస్తున్నారు అన్నారు. ఆయా పార్టీలకు చెందిన నాయకులు ఎమ్మెల్యే ఆనంద్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో సర్పంచులు పాండు, శివకుమార్, పుష్పలత పద్మకర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి ఆయాగ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

కార్యకర్తలు కష్టపడి పని చేయాలి



- పరిగి ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి

నవతెలంగాణ-పరిగి

కార్యకర్తలు కష్టపడి పని చేయాలని పరిగి ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి అన్నారు. శనివారం పరిగి పట్టణ కేంద్రంలోని కెఎంఆర్ నివాసంలో బొంపల్లి గ్రామం నుండి వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి వారి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ..కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి బీఆర్ఎస్‌కు ఓటు వేసే విధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బొంపల్లికి చెందిన వివిధ పార్టీల యువ నాయకులు డి.ప్రవీణ్ యాదవ్, కురువ శ్రీనివాస్ యాదవ్, మహేష్ యాదవ్, మంగలి ప్రవీణ్, వెంకటేశ్ యాదవ్, రాఘవేందర్ యాదవ్, మహేందర్ యాదవ్, విష్ణు యాదవ్, వేణు యాదవ్, కురువ నాని, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

యువ ప్రభంజనం విజయవంతం



- బైక్ ర్యాలీని నిర్వహించిన యువత

నవతెలంగాణ-తాండూర్ రూరల్

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం తాండూరు విలేమున్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన యువ ప్రభంజనానికి తాండూరు మండలం మల్కాపూర్, కోటబాస్‌పల్లి, జినుగుర్తి, అల్లాపూర్, అంతారం, గౌతాపూర్, చెంగోల్, సిరిగిరి పేట, వీరరెడ్డిపల్లి, పర్వతాపూర్, నారాయణపూర్, ఎల్మకన్నా, చన్‌గెస్‌పూర్, తదితర గ్రామాల నుండి యువకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు బైకు ర్యాలీలతో బయలుదేరారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అందరికీ న్యాయం

- మాజీ మంత్రి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్
- అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా



నవతెలంగాణ-కోట్‌పల్లి

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని మాజీ మంత్రి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కొత్తపల్లి, ఎన్కెపల్లి, ఎన్నారం, బార్వాద్, బార్వాద్ తండా, మద్గుల్ తండా, గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ మైనార్టీ ప్రధాన కార్యదర్శి, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఆయూబ్ అన్సారీ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నర్సింగ్ నాయక్, వెంకట్ రాంరెడ్డి, ఎంపీటీసీ నర్సింహారెడ్డి, గ్రామ అధ్యక్షుడు నర్సింలు, రాంచందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రాచి రెడ్డి, రాంచందర్, ఏసు, అంజయ్య, జగన్నాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో యువనాయకుడు అన్వర్ మృతి



నవతెలంగాణ-పెద్దేముల్

గుండెపోటుతో మండల మహేందర్ అన్న యువసేన అధ్యక్షులు అన్వర్ మృతి చెందారు. పెద్దేముల్ గ్రామానికి చెందిన హొటల్ అన్వర్ శుక్రవారం ఇంట్లో గుండెపోటు రావడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. శనివారం ఉదయం ఆస్పత్రిలో మృతి చెందారు.

నవతెలంగాణ

కుల్కచర్లలో రూ.3 లక్షల 60 వేలు నగదు పట్టివేత



నవతెలంగాణ-కుల్కచర్ల

మండల కేంద్రంలో శనివారం పోలీసులు సరైన అనుమతి పత్రాలు లేని రూ.3 లక్షల 60 వేల నగదు సీజ్ చేశారు. ఎస్సై శ్రీశైలం కథనం ప్రకారం.. మండలానికి చెందిన సాలే ఆంజిలయ్య ఎలాంటి అనుమతి పత్రాలూ లేకుండా రూ.3లక్షల 60 వేలతో ప్రధాన చౌరస్తాలో కనిపించాడు. విచారించగా సరైన సమాధానం చెప్పకపోవడంతో డబ్బులను స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు. ఆ డబ్బులను ఎన్నికల అధికారులకు డిపాజిట్ చేశారు. పోలీసులు మాట్లాడుతూ...ఎన్నికల నియమావళి ప్రకారం ఒకవ్యక్తితో రూ.50 వేలు మించి ఉండరాదని, ఎన్నికలు ముగిసేవరకు కోడ్ అమల్లో ఉంటుందని, ఎవరైనా నగదు, ఆభరణాలను తరలిస్తే కఠినచర్యలు ఉంటాయని తెలిపారు.

కిరాణా షాపులో 26 లీటర్ల మద్యం స్వాధీనం

నవతెలంగాణ-మర్పల్లి



మండలంలోని కొత్లపురం గ్రామంలో పక్కాగా అందిన సమాచారం మేరకు కిరాణా షాపులో నిబంధనలకు వ్యతిరేకంగా అమ్ముతున్న 26 లీటర్ల మద్యం సీసాలను శనివారం పోలీసులతో తనిఖీలు చేసి స్వాధీనం చేసుకున్నారని మర్పల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపారు. షాపు యజమానిపై కేసు నమోదు చేశామని మర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇప్పటివరకు 12 కేసులు 130 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారని ఆయన తెలిపారు. నిబంధనలకు వ్యతిరేకంగా దొంగ చాటుగా మద్యం అమ్మకాలు కొనసాగిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని అన్నారు

అభివృద్ధే మరోసారీ అధికారాన్ని ఇస్తుంది



- రిటైర్డ్ ఇంజనీర్స్ అనంతయ్య

నవతెలంగాణ-తాండూరురూరల్

పార్టీ చేసిన అభివృద్ధే మరోసారి అధికారాన్ని ఇస్తుందని జిన్గుర్తికి చెందిన రిటైర్డ్ ఇంజినీర్ అనంతయ్య అన్నారు. ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి సతీమణి ఆర్తిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఆయన మాట్లాడుతూ.. తాండూరు అభివృద్ధికి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఎంతగానో కృషి చేశారని.

రెండో రోజు ఒక నామినేషన్ దాఖలు



నామినేషన్ వేసిన కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి

నవతెలంగాణ-తాండూరు

తాండూరు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికలలో భాగంగా శనివారం ఒక నామినేషన్ దాఖలు అయింది. కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహర్‌రెడ్డి ఫస్ట్ నామినేషన్ దాఖలు చేశారు. తాండూరు పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆర్ఓ కార్యాలయానికి వెళ్లి మనోహర్ రెడ్డి పార్టీ నేతలతో కలిసి వెళ్లారు. నిబంధనల మేరకు ఎన్నికల అధికారి ఎం. శ్రీనివాస్ రావుకు నామినేషన్ పత్రాలను అందజేశారు. మనోహర్‌రెడ్డి వెంట కుటుంబ సభ్యులు, టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎం.రమేష్ మహరాజ్, ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, అధికార ప్రతినిధి కల్వ సుజాత పాల్గొన్నారు.

వారెంటీ లేని గ్యారెంటీ పథకాలను నమ్మొద్దు







- ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి

నవతెలంగాణ-పరిగి

వారెంటీ లేని కాంగ్రెస్ గ్యారెంటీ పథకాలు నమ్మి మోసపోవద్దు అని ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి అన్నారు. శనివారం పరిగి పట్టణ కేంద్రంలోని 13వ వార్డులో ఎమ్మెల్యే మహేష్ రెడ్డి ఇంటింటికీ ప్రచారంలో బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రజలకు వివరించారు. ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రతి గడపకు ఏదో రకంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో పరిగి మున్సిపల్ చైర్మన్ అశోక్ కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సమీర్, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, అన్వర్‌సెట్, మీర్ మహమ్మద్ అలీ, 13వ వార్డు బీఆర్ఎస్ అధ్యక్షుడు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు



- ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సమక్షంలో చేరికలు

నవతెలంగాణ-తాండూరు

తాండూరు నియోజకవర్గంలో వివిధ గ్రామాల నుండి నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీ సంఖ్యలో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. శనివారం నియోజకవర్గంలోని బషీరాబాద్, తాండూరు మండలాలకు చెందిన పలువురు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి పగలు రాత్రి తేడా లేకుండా గ్రామాల్లో పర్యటించడం అన్ని సంఘాల వారిని కలుస్తూ ఇప్పటి వరకూ తను చేసిన అభివృద్ధి పనులు వివరిస్తూ అందరి మద్దతు కూడ గడుతూ గెలుపు బాటలో దూసుకువెళ్తున్నారని పలువురు అన్నారు. తాండూరు మండలం ఖాంజాపూర్‌కు చెందిన మాజీ సర్పంచ్ నర్సింలు, ఉపసర్పంచ్ వెంకటప్ప, భారతమ్మ, నర్సింలుతో పలువురు కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ లలిత, ఉపసర్పంచ్ రమేష్, గ్రామాధ్యక్షుడు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

'కారు గుర్తుకు ఓటు వేద్దాం'



నవతెలంగాణ-బంట్వారం

వికారాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ సతీమణి డాక్టర్ మెతుకు సబితా ఆనంద్ శనివారం మండలం పరిధిలోని రొంపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. వికారాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ నాయకత్వాన్ని బలపరుస్తూ... కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీకాంత్ రెడ్డి, మండలాధ్యక్షులు రాములు యాదవ్, బీఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'కార్యకర్తలే పార్టీకి బలం'



నవతెలంగాణ-పరిగి

కార్యకర్తలే పార్టీకి బలమని ఉమా రామ్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం పరిగి పట్టణ కేంద్రంలోని టిఆర్ఆర్ నివాసంలో పరిగి మున్సిపాలిటీ మందుల కాలనీ నుండి దాదాపు 200 మంది బీఆర్ఎస్ నాయకులు పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డపల్లి కృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఉమా రామ్మోహన్ రెడ్డి, రితిక్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆమె మాట్లాడుతూ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. కార్యక్రమంలో అక్బర్, సర్వర్, జగన్, అశోక్, అఖిల్ తదితరులు ఉన్నారు.

టీఎస్‌టీయూ నాయకులు టీఎస్‌యూటీఎఫ్‌లో చేరిక



- యూటీఎఫ్‌లో చేరిన రాజరత్నం, నరసింహులు
- టీఎస్ యూటీఎఫ్ ఎదుగుదలకు శక్తి వంచనా లేకుండా కృషి చేస్తాం
- టీఎస్ యూటీఎఫ్ సభ్యత్వం అందించి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షులు వెంకటరత్నం

నవతెలంగాణ-కొడంగల్

టీఎస్‌టీయూ ఉపాధ్యాయ సంఘం నాయకులు రాజరత్నం, నర్సిములు శనివారం టీఎస్ యూటీయఫ్ జిల్లా అధ్యక్షులు వెంకటరత్నం ఆధ్వర్యంలో టీఎస్ యూటీఎఫ్‌లో చేరారు. కొడంగల్ లోని టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు వెంకటరత్నం సమక్షంలో టీఎస్ టీయూ సీనియర్ నాయకులు రాజరత్నం, నర్సిములులకు టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వెంకటరత్నం సభ్యత్వం అందించి వారికి శాలువా పూలమాలతో సన్మానించి టీఎస్ యూటీఎఫ్ సంఘంలోకి ఆహ్వానించారు. టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం మాట్లాడుతూ..టీఎస్ యూటీఎఫ్ సామాజిక కార్యక్రమాలతో పాటు ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఉపాధ్యాయులకు అన్యాయం జరిగిన వెంటనే స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించడంలో ముందున్న సంఘంలో టీఎస్ టీయూ నుండి సీనియర్ నాయకులు రాజారత్నం, నర్సిములులు చేరడం టీఎస్ యూటీఎఫ్ అభివృద్ధికి అవసరన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ఏ విధంగా ఉంది ప్రభుత్వం అనుసరిస్తున్న ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను గమనిస్తూ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంఘం టిఎస్ యూటీఎఫ్ అన్నారు, ఉపాధ్యాయుల పక్షాన పనిచేస్తున్న టీఎస్ యుటిఎఫ్ అగ్రగామి సంఘంగా ఉందన్నారు. రాజరత్నం, నర్సిములులు మాట్లాడుతూ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సిద్ధాంతాలకు కట్టుబడి ఉందని, ఉపాధ్యాయ సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తుందన్నాని ప్రశ్నించే సంఘంలో పనిచేయాలనే ఉద్దేశంతోనే సంఘంలో చేరుతున్నామన్నారు. టీఎస్ యూటీఎఫ్ ఎదుగుదలకు శాయశక్తుల కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అశోక్, మండల అధ్యక్షులు బసప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యప్ప, అంజ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.





పరిగి పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డి శనివారం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా బీసీ కాలనీలోని ఓ ఇంట్లో బట్టలను ఇస్త్రీ చేశారు. అనంతరం పరిగి మెయిన్ రోడ్ లోని ఓ టిఫిన్ సెంటర్లో దోశలు వేశారు.

నవతెలంగాణ-పరిగి

తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామేన భీంభారత్





నవతెలంగాణ-చేవెళ్ల

తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామేన భీంభారత్ అన్నారు. శనివారం చేవెళ్ల మండల పరిధిలోని దేవరంపల్లి, రేగడి ఘనపూర్, నాంచేరి, కిష్టాపూర్, ఇంద్ర రెడ్డి నగర్, అంతారం, కౌకుంట్ల, నవులయపల్లి, వెంకన్నగూడ తదితర గ్రామాలలో కాంగ్రెస్‌ను గెలిపించాలని ఇంటింటా ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు పని చేయాలన్నారు. చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు ప్రతి కార్యకర్తా కష్టపడి పనిచేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని సూచించారు. నెల రోజులు కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడితే ప్రజలకు, రైతులకు, నాయకులకు ఎంతోమేలు జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ అధ్యక్షులు చింపుల సత్యనారాయణ రెడ్డి, చేవెళ్ల సర్పంచ్ బండారు శైలజా ఆగిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, పడాల రాములు, పార్టీ మండల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, పీసీసీ సభ్యులు జనార్ధన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు పడాల ప్రభాకర్, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, మాజీ సర్పంచ్ దవల్ గారి గోపాల్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమతారెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అద్యక్షుడు మద్దెల శ్రీనివాస్, వార్డు సభ్యులు మల్గారి మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షులు బండారి వెంకట్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, నాయకులు ప్రభాకర్, పాండు, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ గుడుపల్లి పెంటారెడ్డి, గోపాల్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి కసిరెడ్డిని గెలిపించండి

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి సతీమణీ కసిరెడ్డి మాదవరెడ్డి





నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే నవంబర్ 30వ తేదీన నిర్వహించే ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన సతీమణి కసిరెడ్డి మాధవి రెడ్డి అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని మాదాయిపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులతో మహిళలతో కలిసి ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కసిరెడ్డి మాధవి రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్‌కు ఓటేస్తే బీఆర్ఎస్ నాయకులే బాగుపడతారనీ, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ప్రజ లందరూ బాగుపడతారన్నారు. గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు భగవాన్ రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మోహన్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి రవీందర్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి, కల్వకుర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ అజీమ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ, మండల మైనారిటీ అధ్యక్షులు అరిఫ్, దేవునిపడకల్ సర్పంచ్ శ్రీశైలం, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ రమేష్ యాదవ్, ఎంపీటీసీలు అంబాజీ, ఉపసర్పంచ్ అజీజ్, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలన సంక్షేమానికి చిరునామా

- కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి
- కడ్తాల్ మండలంలో విస్తృతంగా ఇంటింటి ప్రచారం
- అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్న ప్రజలు





నవతెలంగాణ-ఆమనగల్

కాంగ్రెస్ పాలన సంక్షేమానికి చిరునామా అని కల్వకుర్తి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. నాగర్ కర్నూల్ జడ్పీ వైస్ చైర్మెన్ బాలాజీ సింగ్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డితో కలిసి శనివారం ఆయన కడ్తాల్ మండలంలోని వాసుదేవ్ పూర్, ముద్విన్, చరికొండ తదితర గ్రామాల్లో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను వెంటనే అమలు చేస్తామన్నారు. ముఖ్యంగా రెండు లక్షల రూపాయలు రైతు రుణమాఫీ, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేస్తామన్నారు. అదేవిధంగా వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు ఇందిరమ్మ పింఛన్లు, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, ప్రతి నెలా రూ.2,500లు ఆర్థిక చేయూత, రూ.500లకే గ్యాస్ సిలిండర్, ప్రతి కుటుంబానికి 200 వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతు భరోసాతో కౌలు రైతులతో కలిపి రైతులందరికీ ఎరాకు పెట్టుబడి సాయంగా రూ.15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు, వరి పంట క్వింటాలుకు రూ.500ల బోనస్, ఉన్నత విద్యను అభ్యసింస్తున్న విద్యార్థులకు రూ.5 లక్షల వరకు అందేవిధంగా విద్యా భరోసా కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని వారు చెప్పుకొచ్చారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు డప్పుల దర్వులతో, మంగళహారతులతో కసిరెడ్డి నారాయణరెడ్డి తదితరులను ఘన స్వాగతం పలికారు. ప్రచారంలో భాగంగా ఆయా గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు కసిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు సబావత్ బిచ్యానాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్, ఎంపీపీ కమ్లి మోత్యానాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రవికాంత్ గౌడ్, మండల అధ్యక్షులు కేతావత్ హీరాసింగ్ నాయక్, మాజీ సర్పంచ్లు నంద్యా నాయక్, రచ్చ శ్రీరాములు, శివాజీ, యాదయ్య, ఎంపీటీసీ సభ్యులు పాలకుర్ల రాములు, నాయకులు హన్మా నాయక్, భాస్కర్ రెడ్డి, యాదగిరి రెడ్డి, బాలరాజు, జహంగీర్ అలి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-షాద్ నగర్

టీడీపీ ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షులు కర్ణేకోట రమేష్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. శనివారం కాంగ్రెస్ కార్యాలయంలో అసెంబ్లీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో చేరారు. వారికి కాంగ్రెస్ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కర్ణేకోట రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ద్వారానే బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం చేకూరుతుందని, అందుకే తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరానని తెలిపారు. కాంగ్రెస్‌ను నియోజకవర్గంలో గెలిపించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకట్ రాంరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి, ఎంపీటీసీ బొమ్మ అరుణ అంజయ్యగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాల్‌రాజ్ గౌడ్, సుదర్శన్, అంతారం బాలయ్య, కండ్లపల్లి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

మల్ రెడ్డి రంగారెడ్డి గెలుపొందాలని ప్రత్యేక పూజలు

- ఆరుట్ల సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి



నవతెలంగాణ-మంచాల

మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో గుడిగంటలు, మేగిదం కార్యక్రమంలో భాగంగా మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు ఎండీ సలాం ఆధ్వర్యంలో గుళ్ళు, మసీద్, దర్గాల్లో, గాడి ఫీర్ల దర్గాలో కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి గెలుపు కోసం ప్రత్యేక పూజలు చేసి ఎన్నికల ప్రచారం ప్రారంభించినట్టు ఆరుట్ల సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఎండీ గాలిబ్‌బాయి, రఫిద్, ఇమ్రాన్, అశ్రఫ్, జపార్, షాహీద్, భూరాన్, మాజీ సర్పంచ్ సుంకరి పాండు, నాయకులు కావలి బగ్గరాములు, పంబాల బగ్గారాములు, రావుల బాశయ్య, మార సురేష్, వేదిరే సికిందర్ రెడ్డి, చెరుకు నర్సింహ, మెండు వెంకట్ రెడ్డి, ఎన్నుదుల సురేష్ తదితరులు ఉన్నారు.

'11న చలో హైదరాబాద్ మాదిగల విశ్వరూప మహాసభకు తరలాలి'



నవతెలంగాణ-శంకర్‌పల్లి

నవంబర్ 11న చలో హైదరాబాద్ మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు క్యాసారం శంకర్‌రావు మాదిగ అన్నారు. శనివారం శంకర్ పల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహ సమీపంలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ కోసం తాడో పేడో తేల్చుకోవటం ప్రతీ మాదిగ బిడ్డ, ఇంటికీ తాళాలు వేసి 11 న హైదరాబాద్‌కు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం వచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ మహా సభకు ముఖ్య అతిథిగా హాజరవుతున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ హాజరవుతున్నట్టు తెలిపారు. కావున రాష్ట్రంలో ఉన్న మాదిగ ఉపకులాలను కలుపుకుని మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు హైదరాబాద్‌కు లక్షలాదిగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బ్యాతల శివ శంకర్, ఎంఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాని భానుప్రసాద్ మాదిగ, ఉపాధ్యక్షులు దశరత్, దేశ్ పండే శ్రీనివాస్, ఎంఎస్ఎఫ్ మండల కో-కన్వీనర్ శ్రీకాంత్, ఖానాపురం శేఖర్, ప్రభు,సుగుణకర్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

11న విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి



- మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ పి. ఆనంద్ మాదిగ

నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

ఈ నెల 11న హైదరాబాద్‌లో నిర్వహించే విశ్వరూప మహాసభను జయప్రదం చేయా లని మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ పి. ఆనంద్ మాదిగ కోరారు. శనివారం మహాసభకు సంబంధించిన కరపత్రాన్ని వికారాబాద్ జిల్లాకేంద్రంలో మాదిగ లాయర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభకు భారీగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి గొల్ల శివ, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు వీఎస్ రాజు మాదిగ, డప్పు మహేందర్ మాదిగ, డప్పు మోహన్ మాదిగ, జగన్ మాదిగ, ప్రకాష్ మాదిగ, అంజి, మధు మహిళా నాయకురాలు పుష్ప, సదానందం, న్యాయవాదులు ఏ శంకర్, జగదీష్, మహావీర్ బందయ్య, పడమటి నర్సింలు, తులసి రామ్, మురళి, జె. నర్సింలు, అంజి, ఎం రాజు, బి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

విభేదాలు వీడి పార్టీ కోసం పని చేయాలి

- ఏఐసీసీ కార్యదర్శి బోసురాజు
- మర్రి నిరంజన్‌రెడ్డితో సమావేశం



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

విభేదాలు వీడి పార్టీ కోసం పని చేయాలని ఏఐసీసీ కార్యదర్శి బోసురాజు సూచించారు. టికెట్ రాకపోవడంతో అలకబూనిన మర్రి నిరంజన్‌రెడ్డితో ఆయన సమావేశమయ్యారు. ఆయనతో పాటూ జాతీయ కాంగ్రెస్ కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి, ఇతర నాయకులు కలిసి ఆయనతో చర్చించారు. ఈ సందర్భంగా బోసురాజు మాట్లాడుతూ.. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మర్రి నిరంజన్ రెడ్డి సేవలు పార్టీకి అవసరమన్నారు. నిర్వీర్యమంగా ప్రజాసేవలో, ప్రజాప్రతినిధిగా కొనసాగుతున్నారని చెప్పారు. ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్న నిరంజన్‌రెడ్డి సేవలను పార్టీ అధినాయకత్వం గుర్తించిందన్నారు. త్వరలోనే పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ తరపున హామీ ఇస్తున్నట్టు చెప్పారు. ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి కృషి చేయాలన్నారు. అభ్యర్థి గెలుపు బాధ్యతలను తీసుకుని పని చేయాలన్నారు. తొందరపాటుగా ఏ నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని కోరారు. ఆయన వెంట యాచారం మండల మాజీ వైస్ ఎంపీపీ దెంది రాంరెడ్డి, కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం మండల మాజీ అధ్యక్షులు కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.



పిల్లిపల్లిలో హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపనోత్సవం

- ఆలయంను పునర్నిర్మాణం చేసిన ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్‌రెడ్డి



నవతెలంగాణ-యాచారం

మండల పరిధిలోని నందివనపర్తి అను బంధ గ్రామమైన పిల్లిపల్లిలో బిఎన్‌రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో హనుమాన్ ఆలయం పునర్ని ర్మాణం జరిగింది. శనివారం హనుమాన్ ఆలయ ప్రతి ష్టాపన ఉత్స వం సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బిల కంటి శేఖర్‌రెడ్డి, సర్పంచ్ కంబాళ్లపల్లి ఉదయశ్రీ లు కుటుంబ సమేతంగా హెూమాలు నిర్వహించారు. ఆలయ పునర్నిర్మాణం చేసిన శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయ, సహకారాలు అందించినట్టు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు కొంగళ్ల జోగిరెడ్డి, మాజీ సర్పంచ్ రాజునాయక్, ఉప సర్పంచ్ మూడేళ్ల గోవర్ధన్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ కంబాళ్లపల్లి మల్లారెడ్డి, వార్డు సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కిలో గంజాయిని స్వాధీనం



నవతెలంగాణ-చేవెళ్ల

అక్రమంగా తరలిస్తున్న గంజాయిని చేవెళ్ల పోలీసులు పట్టుకున్నారు. చేవెళ్ల ఎస్సై ప్రదీప్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఎన్నికల తనిఖీల్లో భాగంగా శనివారం చేవెళ్ల మండల కేంద్రంలో పోలీసులు వాహనాలు తనిఖీలు చేశారు. ఆటోలో అక్రమంగా తరలిస్తున్న కిలో గంజాయిని పట్టుకున్నారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన రాజ్‌కుమార్, బీహార్ రాష్ట్రనికి చెందిన దిలీప్ కుమార్లు ఇరువురు హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. అయితే వీరి ఇద్దరు గంజాయిని అక్రమంగా తరలించి డబ్బులు సంపాది స్తున్నారు. అయితే శనివారం షాద్‌నగర్ నుంచి చేవెళ్ల వైపు వస్తున్న ఆటోను చేవెళ్ల పోలీస్‌లు తనిఖీ చేయగా ఆటో సీటు కింద ఒక కిలో గంజాయి లభించింది. పట్టుబడిన గంజాయిని సీజ్ చేశారు. ఇరువురిని అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నట్టు చేవెళ్ల ఎస్సై ప్రదీపకుమార్ తెలిపారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చని బీఆర్ఎస్

- కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహర్‌రెడ్డి



నవతెలంగాణ-కోట్‌పల్లి

ఇచ్చిన హామీలను నెరవేర్చని బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రజలను అనేక విధాలుగా మోసం చేస్తుందని కాంగ్రెస్ తాండూర్ అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. కోట్‌పల్లి మండల కేం ద్రంతో పాటు అన్న సాగర్, లింగంపల్లి, బుగ్గపూర్, ఇందోల్, ఒగ్లపూర్, తదిత ర గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఇప్పటికీ నెరవేర్చలేదని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కల్వ సుజాత, సీనియర్ నాయకులు మైపాల్‌రెడ్డి, పెద్దేముల్ జడ్పీటీసీ ధారసింగ్, అంజయ్య, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలు

- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



నవతెలంగాణ-తుర్కయంజాల్

దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని ఆదిత్యనగర్ కాలనీ ఫెస్-2లో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆయనకు ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీవాసులు కలిసిమెలిసి కాలనీలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కాలనీవాసులు మంచిరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయన వెంట డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, రైతు బంధు జిల్లా అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ కందాడ లక్ష్మారెడ్డి, కౌన్సిలర్ పుల్లగుర్రం విజయానంద్‌రెడ్డి, కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

జోరుగా బీఆర్ఎస్ ప్రచారం









రాజేంద్రనగర్ నియోజవర్గ ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్‌ను మరోసారి గెలిపించాలని ఆ పార్టీ నాయకులు కోరారు. శనివారం బీఆర్ఎస్ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహించారు. నార్సింగి మున్సిపాలిటీలో పార్టీ మండలాధ్యక్షులు రామేశ్వరం నర్సింహా, వైష్ చైర్మెన్ వెంకటేష్‌యాదవ్, గౌలిదొడ్డిలో చైర్‌పర్సన్ రేఖాయాదగిరి, మణికొండలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, శ్రీరాంలు, మైనార్టీ మండలాధ్యక్షులు ఎండీ బషీర్‌బా య్, బండ్లగూడలో మేయర్ మహేందర్‌గౌడ్, అధ్యక్షులు సురేష్‌గౌడ్, కార్పొరేటర్లు ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, కార్యకర్తలు, కో-ఆప్షన్ సభ్యులు, డైరెక్టర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గండిపేట్





వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- నార్సింగి చైర్‌పర్సన్ రేఖాయాదగిరి



నవతెలంగాణ-గండిపేట్

పేదల కోసం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకో వాలని చైర్‌పర్సన్ దార్గుపల్లి రేఖాయాదగిరి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బ్యాగరి విష్ణువర్ధన్ అన్నారు. శనివారం నార్సింగి మున్సిపాలిటీలోని వట్టినాగులపల్లి గ్రామంలో నగరంలోని కాంటినేటల్ ఆస్పత్రి సహకారంతో విష్ణు రియాల్టీ వారి మిత్ర బృందం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ... పేద కోసం వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను అందించినట్టు తెలిపారు. వైద్య శిబిరాన్ని చైర్‌పర్సన్ తో కలిసి బీఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. పేదలకు మెరుగైన వైద్యం అందిం చేందుకు కృషి చేసిన వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. కాంటినేటల్ ఆస్పత్రి వైద్య బృందం, నిర్వహ కులు బీఆర్ఎస్ నాయకులు వి ష్ణువర్ధన్, పర్వేద రాజు, బక్కని సాయికుమార్, దారా వెంకటేష్, విక్రమ్, టిల్లు పాల్గొన్నారు.



వీఆర్ఏల వెట్టి చాకిరికి విముక్తి ఎప్పుడు ?

- సమ్మె సమయంలో 111 మంది మృతి
- ఎట్టకేలకు ప్రభుత్వ ఉద్యోగులుగా జీవో జారీ
- సర్దుబాటు చేశారు జీతం మరిచారు



నవతెలంగాణ-తాండూరు రూరల్

స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు గడుస్తున్నా వీఆర్ఏలకు మాత్రం ఇంకా స్వాతంత్రం రానట్టే. స్వరాష్ట్రంలోనైనా న్యాయం జరుగుతుందేమోనని ఎంతగానో ఆశతో ఉన్న అది నిరాశగానే మిగిలిపోతుంది. 5 ఏండ్లు వీఆర్ఏగా విధులు నిర్వహిస్తే ప్రభుత్వం వీఆర్వోగా పదోన్నతి కల్పించేది. రాష్ట్రం ఏర్పడ్డ 7ఏండ్లకు తెలంగాణ ప్రభుత్వం సెప్టెంబర్ 2021 సంవత్సరంలో వీఆర్వో వ్యవస్థ రద్దు చేసింది. నిజాం కాలం నాటి నుండి వీఆర్ఏలుగా పనిచేస్తున్న వారికి ఎలాంటి పదోన్నతీ పొందే అవకాశం లేకుండా పోయింది. వ్యవస్థ రద్దు చేసే సమయంలో 4 ఏండ్ల క్రితం అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న వీఆర్ఏలు అధిక శాతంలో దారిద్ర రేఖకు దిగువ ఉన్నవారే ఉన్నారని ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి. పే స్కేలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. సీఎం కేసీఆర్ 3 నెలల క్రితం జులై 24.2023న ఎట్టకేకలకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించినట్లు జీవో 81 జారీ చేశారు. జారీ అయిన నెల తర్వాత 16.555 మందికి పే స్కేల్ అమలు వివిధ శాఖలకు బదలాయింపు చేస్తూ ఆర్థికశాఖ 85 జీవో జారీ చేసింది. మరో 3 వేల మందికి 61ఏండ్లు దాటిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇస్తామని పొందుపరిచారు. 2 జీవోలను పరిగణలోకి తీసుకొని రాండమజాన్ పద్ధతిన వీఆర్ఏల బదలింపు ఆగస్టు9 2023. జరిగింది. ఆగస్టు 10న జిల్లా కలెక్టర్లు జిల్లాలో వివిధ శాఖలకు అలర్ట్ అయినా ఉద్యోగులకు నియామక పత్రాలు అందజేశారు. దీంతో వారు ఉద్యోగాలు చేస్తూ 3 నెలలు దాటినా ఇప్పటికీ ప్రభుత్వం నుండి ఐడి నెంబర్ రాక జీతాలు అందక సతమతమవుతున్నారు. రాండమైజన్ పద్ధతిన కేటాయింపులు జరగడంతో కొందరికి జిల్లాలే మారిపోయాయి. ఉద్యోగం వచ్చిందని సంతోషంతో అప్పులు చేసి ఉద్యోగం నిర్వహిస్తున్నారు. జీతాలు చెల్లించాలని.ప్రభుత్వ అధికారులను వేడుకుంటున్న. కోర్టు కేసు ఉండడం వల్ల ఏమీ చేయలేకపోతున్నామని చేతులెత్తేస్తున్నారు. తప్ప వీరికి న్యాయం చేసే దిశలో ప్రభుత్వం మాత్రం ఆలోచన చేస్తలేదు. సమ్మె సమయంలో రాష్ట్రవ్యాప్తంగా 111 మందికి పైగా మృతి చెందారు. 2021 జూన్ ప్రభుత్వ ఉద్యోగులు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులతో పాటు ప్రజా ప్రతినిధులకు ప్రస్తుతం అందుతున్న జీతానికి మరో30 శాతం అనిటోరియం చెల్లించాలంటూ జీవో జారీ చేసింది. జీవోలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగిన వీఆర్ఏలకు మాత్రం 30 శాతం హానిటోరియం అందని ద్రాక్ష గానే మిగిలిపోయింది. సమ్మె కాలం 3 నెలల జీతం ఇప్పటికీ అందలేదు. ఉద్యోగం నుండి లక్షల్లో జీతం తీసుకుంటున్న వారికి మాత్రం అన్ని వర్తిస్తాయి. రెక్కాడితే గాని డొక్కాడని వీఆర్ఏలకు మాత్రం ఏదీ వర్తించచదా నిజం కాలం నుండి పనిచేస్తున్న వీఆర్ఏలకు ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించడం బాగానే ఉంది కానీ జీతాలు చెల్లించడంలో మాత్రం అలసత్వం వహిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రతి వీఆర్ఏకు న్యాయం చేయాలని కోరుతున్నారు.



ప్రతి వీఆర్ఏకూ న్యాయం చేయాలి
వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలి



ప్రభుత్వం ప్రతి వీఆర్ఏకు న్యాయం చేసి వారసులకు ఉద్యోగాలు ఇచ్చి ప్రస్తుతం. వివిధ శాఖల్లో ఉద్యోగాలు చేస్తున్న వీఆర్ఏలకు వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా ఐడి నెంబర్లు కేటాయించి జీతాలు చెల్లించాలి. వీఆర్ఏలకు పే స్కేల్ కల్పించడం తప్పు కాదు. లక్షల్లో జీతాలు తీసుకుంటున్న వారికి. అదనంగా 30 శాతం ఆనిటోరియం చెల్లించారు. నిత్యం అన్ని శాఖల అధికారులకు.సహకరిస్తూ విధులు చేస్తున్న మాకు ఒక్క రూపాయి చెల్లించలేదు. ఇప్పటికి రాలేదు. వీఆర్ఏల సమస్యలను పెద్ద మనసుతో ప్రభుత్వం పరిష్కరించి మమ్మల్ని ఆదుకుంటే.బాగుంటుంది

జనార్ధన్, వీఆర్ఏ జేఏసీ వికారాబాద్ జిల్లా కో కన్వీనర్

న్యాయం జరగకపోతే సుప్రీంకోర్టు నైనా ఆశ్రయిస్తాం



న్యాయం జరగకపోతే. సుప్రీంకోర్టు నైనా ఆశ్రయిస్తాం. రాండమెంజన్ సిస్టంలో పేర్లు ఉన్న 61 మంది వీఆర్ ఏలకు పోస్టింగ్ అలర్ట్ కాలేదు. వీఆర్వో వ్యవస్థ అమలులో ఉంటే 5 ఏండ్లు పైబడిన వారికి పదోన్నతులైన లభించేవి. ఆ వ్యవస్థ రద్దుతో అది కూడా దక్కకుండా పోయింది. వ్యవస్థ రద్దు అయినప్పుడు. ఏ ఒక్కరూ రద్దు వద్దంటూ న్యాయస్థానాన్ని ఆశ్రయించలేదు కానీ. త్వరగా పదోన్నతులు పొందిన వారికి ఐడీలు ఇచ్చి జీతం చేసి పోస్టింగ్ అలర్ట్ కాని వారికి పోస్టింగ్ ఇచ్చి న్యాయం చేయకపోతే సుప్రీంకోర్టు నైనా ఆశ్రయిస్తాం.

కే సత్యనారాయణ,వీఆర్ఏల హక్కుల సాధన సమితి రాష్ట్ర కన్వీనర్

బీఆర్ఎస్‌లోకి వలసల పర్వం

- వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి చేరిన బొంపల్లి యువ నాయకులు



నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని బొంపల్లిలో కాంగ్రెస్ యువ నాయకులు ప్రవీణ్ యాదవ్, కురువ శ్రీనివాస్ యాదవ్, మహేష్ యాదవ్, మంగలి ప్రవీణ్, వెంకటేశ్ యాదవ్, రాఘవేందర్ యాదవ్, మహేందర్ యాదవ్, విష్ణు యాదవ్, వేణు యాదవ్, కురువ నాని, మనీష్ తదితరులు శనివారం బీఆర్ఎస్ పరిగి ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన యువకులకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ పరిగి ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి మాట్లాడుతూ..యువకులు బీఆర్ఎస్ బలోపేతానికి విజయానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో దోమ జడ్పీటీసీ కొప్పుల నాగిరెడ్డి, వైస్ ఎంపీపీ మల్లేశం, మండలాధ్యక్షులు గోపాల్ గౌడ్, మచ్చేందర్ రెడ్డి, బొంపల్లి ఎంపీటీసీ రాఘవపురం రాములు, ఉపసర్పంచ్ రఫిక్ పాష, పవన్ యాదవ్,షేరాన్, షఫీ, వెంకటేష్, మోసిన్ రియాజ్, ముక్తార్, బండకింది రాఘవేందర్, మాజీ ఎంపీటీసీ సంగయ్య యాదవ్, లోకేష్ యాదవ్, పట్నం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుసోమారం సర్పంచ్ నేడు కాంగ్రెస్‌లోకి చేరిక



నవతెలంగాణ-ధారూర్

మండలం మున్నూరు సోమారం సర్పంచ్ అనూష రాం రెడ్డి దంపతులు బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆదివారం మాజీ మంత్రి ప్రసాద్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరనున్నారు. తెలంగాణ ఉద్యమకారుడైన రాం రెడ్డి గతంలో రైతుబంధు మండల అధ్యక్షుడిగా సేవలం దించారు. తెలంగాణ ఉద్యమ సమ యంలో క్రియాశీలక పాత్ర వహించారు. పార్టీలో ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ సరైన ప్రాధాన్యత ఇవ్వకపోవడం ఉద్యమకారులపై కక్ష సాధిం పులకు పాల్పడడంతో ఎమ్మెల్యే ఆనంద్ వైఖరిని విభేదించి బాధాతప్త హృదయంతో పార్టీని విడాలని నిర్ణయించుకున్నారు.

కాంగ్రెస్‌ను ప్రజలు గెలిపించడం ఖాయం

- కాంగ్రెస్‌లోకి ఐనాపూర్‌కు చెందిన బీఎస్పీ, బీఆర్ఎస్‌ల నాయకులు
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రామ్మోహన్ రెడ్డి



నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని ఐనాపూర్‌కు చెందిన మండల బీఎస్పీ అధ్యక్షులు గార్లపల్లి మల్లేష్, దోమ మండల బీసీ అధ్యక్షుడు ఎం.అంజయ్య, గోవర్ధన్, బీఆర్ఎస్ గ్రామ ఉపాధ్యక్షుడు గార్లపల్లి నర్సింలు, బీఆర్ఎస్ నాయకులు ఎరుపుల శ్రీనివాస్, 50మంది డీసీసీ అధ్యక్షులు, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలున్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



నవతెలంగాణ-కుల్కచర్ల

మండలం మజాహిద్‌పూర్‌కు చెందిన పలువురు నాయకులు శనివారం పీసీసీ సభ్యుడు డాక్టర్ రితిక్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పలువురు మాట్లాడుతూ..పరిగిలో డాక్టర్ రామ్మోహన్ రెడ్డి విజయానికి కృషి చేస్తా మన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

మోమిన్ కుర్దులో ఇంటింటి ప్రచారం



- బీఆర్ఎస్ గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-దారురు

మండల కేంద్రంలోని మోమిన్‌కుర్దులో ఇంటింటి ప్రచారం నిర్వహించినట్లు గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్‌కు అండగా ఉండాలని రాబోయే ఎన్నికల్లో భారీ మెజారిటీతో ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనందును గెలిపించాలని గ్రామస్తులను ఆయన కోరారు. ప్రభాకర్ గౌడ్, యాదయ్య, రామచారి, ఎ.అంజయ్య పాల్గొన్నారు.

జోరుగా జగదీశ్వర్ గౌడ్ పిల్లల ప్రచారం



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్‌ను గెలిపించాలని కోరుతూ అయన కూతురు హారిక, కొడుకు వైభవ్‌లు సీనియర్ నాయకులు నర్సింహా గౌడ్, వీరేశం గౌడ్‌లతో కల్సి నియోజకవర్గంలోని డోయేన్స్ కాలనీలో ఇంటింటికి కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వెంకటేష్ గౌడ్, కార్తిక్ గౌడ్, ఊర్మిళ, ప్రీతీ, మల్లేశ్వరి, శారదా తదితరులు పాల్గొన్నారు.

'మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ గెలుపునకు కృషి చేద్దాం'



నవతెలంగాణ-మర్పల్లి

వికారాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ గెలుపునకు కృషి చేద్దామని జిల్లా నాయకులు రామేశ్వర్, దివాకర్, నాగేష్, సలీంలు అన్నారు. శనివారం మండల కేంద్రంలో 6 గ్యారెంటీ పథకాలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. ప్రజలంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారని ఒకేసారి లక్ష రూపాయల రుణమాఫీ చేసి మరో లక్ష రూపాయలు రైతు చేతికి అందించిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్ యాదవ్ నర్సింగ్ యాదవ్, పాండు నాయక్, గణేష్, శివ, సర్వేశ్వర్, గోపాల్ నాయక్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి గెలుపునకు డాక్టర్లు అందరూ సహకరించాలి'



నవతెలంగాణ-తాండూరు

ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు డాక్టర్లందరూ సహకరించాలని కోరుతూ శనివారం తాండూరు ఇండియన్ మెడికల్ అససియేషన్ డాక్టర్లతో ఎమ్మెల్యే తల్లి జడ్పీటీసీ ప్రమోదిని, ఎమ్మెల్యే సతీమణి ఆర్తి రెడ్డి కోరారు. వారు మాట్లాడుతూ..ఎన్నో ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న మాత శిశు ఆస్పత్రికి నిధులు మంజూరు చేయించి ప్రారంభించడంతో పాటు జిల్లా ఆస్పత్రిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రయివేట్ ఆస్పత్రికి దీటుగా తీర్చిదిద్దారన్నారు. తాండూరును మరింత ముందుకు తీసుకెళ్లడానికి డాక్టర్లు అందరూ సహకరించాలని వారు కోరారు. డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు .

'శేరిలింగంపల్లి టికెట్ బీజేపీకే ఇవ్వాలి'



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్ బీజేపీకే కేటాయించాలని అపార్టీ నాయకులు అధిష్టాన వర్గాన్ని కోరారు. నియోజకవర్గంలో 7 లక్షలకు పైగా ఓటర్లు ఉన్నారని, గతంలో 2009, 2014లో టీడీపీ పొత్తుతో బీజేపీ నుండి ప్రాతినిధ్యం వహించలేక పోయిందన్నారు. 2018 సార్వత్రిక ఎన్నికలలో బీజేపీ ఒంటరిగా పోటీ చేసి మంచి ఓటింగ్ శాతాన్ని నమోదు చేసిందన్నారు. గతంలో లాగానే ఈసారి కూడా జనసేన పార్టీ తో పొత్తు కావడం, పొత్తులో భాగంగా జనసేన శేరిలింగంపల్లి నియోజకవర్గ టికెట్ ఇవ్వాలి అనే ప్రచారాలు విస్తృతంగా వస్తున్న నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర విచారం వ్యక్తపరుస్తున్నారు. నియోజకవర్గంలో బలమైన క్యాడర్ కలిగిన బీజేపీకే టికెట్ కేటాయించాలని రాష్ట్ర నాయకత్వానికి నియోజకవర్గ నాయకులు కోరారు. బీజేపీ నుండి అభ్యర్థి ఎవరైనా, శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు.



మండల కేంద్రంలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గఫార్ వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి నాయకులు వసంత్ కుమార్ గౌస్ హుస్సేన్ మబ్బుల్ లాయక్ జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -మర్పల్లి

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలా అభివృద్ధి

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రామ్మోహన్ రెడ్డి
- కాంగ్రెస్‌లో చేరిన రాపోల్ బీఆర్ఎస్ నాయకులు





నవతెలంగాణ-పరిగి

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని డీసీసీ అధ్యక్షుడు, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రామ్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం పరిగి పట్టణ కేంద్రంలోని టిఆర్ఆర్ నివాసంలో పరిగి మండలం రాపోలుకి చెందిన బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. రామ్మోహన్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాడని ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్లు దోచుకున్నారని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు భూమన్న గారి పరశురాం రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవర్ధన్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గండు వెంకటేష్, ఎర్రగండ్ల పవన్ కుమార్, గండు రవి, కాంగ్రెస్‌లో చేరిన నాయకులు బీఆర్ఎస్‌కు చెందిన వార్డు మెంబర్లు బ్యాగరి వెంకటేష్, మాల చంద్రయ్య, కంచి రాములు, గండు రామచంద్రయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

'బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం'



నవతెలంగాణ-కొడంగల్

కాంగ్రెస్‌లు ఎన్ని జిమ్మిక్కులు చేసినా రాష్ట్రంలో తిరిగి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని బీఆర్ఎస్ యువ నాయకులు మెరుగు రవికుమార్, నరోత్తంరెడ్డిలు ధీమా వ్యక్తం చేశారు. శనివారం దౌల్తాబాద్ మండలం అంతారంలో ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు సీఎం కృషి చేస్తున్నారన్నారు. ప్రతి పేదింటికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న పార్టీ బీఆర్ఎస్ అన్నారు. ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం





నవతెలంగాణ నవాబుపేట్

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారంలో భాగంగా శనివారం మండల పరిధిలోని చించల్పేట్, అత్తాపూర్, అక్నాపూర్, నారెగూడ, గ్రామాల్లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. చేవెళ్ల అభ్యర్థి భీమ్ భరత్ సతీమణి పమేన జ్యోతిబిమ్ భరత్ మండల నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ మండలాధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో యువకులకు ఉద్యోగాలు రాలేదు కానీ కేసీఆర్ కుటుంబానికి చేవెళ్ల నియోజకవర్గంలో యాదయ్య కుటుంబానికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే యువతకు ఉద్యోగాలు రావాలంటే కాంగ్రెస్‌కే ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో బి బ్లాక్ అద్యక్షులు మధుసూదన్ రెడ్డి, మేడిపల్లి వెంకటయ్య, కొండల్ యాదవ్, సామ వెంకట్ రెడ్డి, అడ్వకేట్ ప్రభావతి ఆనందం, పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- కాంగ్రెస్ 6 గ్యారెంటీ హామీలపై ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-కొడంగల్

కేంద్ర, రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయమని, ప్రజలంతా కాంగ్రెస్ కోసం ఎదురుచూస్తున్నారని కొడంగల్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ దాము, పట్టణ కార్యదర్శి రాములు అన్నారు. కాంగ్రెస్ నాయకులు శనివారం కొడంగల్ మున్సిపల్‌లో కొడంగల్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ దాము ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ అధికారంలోకి వస్తే అమలుచేసే 6 గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ప్రస్తుతం అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాసంక్షేమాన్ని విస్మరించాయన్నారు. కాంగ్రెస్ అన్ని వర్గాలకు అండగా ఉంటుందన్నారు. రేవంత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రమేష్, నర్సింలు, వెంకటేష్, మొగులప్ప, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కారు జోరు కాంగ్రెస్ బేజార్



- తాండూరు మండలంలో ఖాళీ అవుతున్న కాంగ్రెస్

నవతెలంగాణ-తాండూరు రూరల్

తాండూరు మండలం ఖాంజాపూర్ నుండి కాంగ్రెస్ వీడి భారీగా బీఆర్ఎస్‌లో చేరారు. వారిని ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి రోహిత్ రెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీ అభ్యర్థి రోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. తాండూరులో కారు జోరుకు కాంగ్రెస్ కథం అయిందన్నారు. గ్రామాల్లో బీఅర్ఎస్‌కు మరింత ఆదరణ పెరిగింది. ఖాంజాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పం చ్ నర్సింలు, ఉప సర్పంచ్ వెంకటప్ప, భారతమ్మ, నర్సింలు. సర్పంచ్ లలితా, ఉపసర్పంచ్ రమేష్, గ్రామాధ్యక్షుడు మహేందర్ తదితు లున్నారు.

ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా



నవతెలంగాణ-నవాబుపేట్

మండల పరిధిలోని మూలమాడ, మందాన్ పల్లి, కుమ్మర్ గూడ, గేట్వనం పల్లి, కడిచర్ల, మాదారం ,మినాపల్లి ఖాలాన్, ఆర్కతల, గ్రామాలలో బీజీపీ అభ్యర్థి కె ఎస్ రత్నం శనివారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అభివృద్ధి కార్యక్రమాలు చేశానని ఈ ఎన్నికలలో బీజేపీని గెలిపిస్తే మండలాన్ని ఇంకా అభివృద్ధి చేస్తానని అన్నారు. కార్యక్ర మంలో మండలాధ్యక్షుడు కందాడ నరేందర్ రెడ్డి, మాణికరెడ్డి, గోపాల్, శ్రీకాంత్ రెడ్డి, కిషన్ రెడ్డి, మాణిక్యం, సాయి కుమార్, మం డల బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రచారం





నవతెలంగాణ-కుల్కచర్ల

పరిగి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా కుల్కచర్ల కాంగ్రెస్ నాయకులు గ్రామ గ్రామానా ప్రచారం నిర్వహిస్తున్నారు. శనివారం మండలం తిర్మలాపూర్, చెరువు ముందల తండాల్లో ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు బోలుసని భీంరెడ్డి, మండలాధ్యక్షులు ఆంజనేయులు ముదిరాజ్, జిల్లా నాయకులకు కుమ్మరిస్వామి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేపట్టే 6 గ్యారెంటీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కాంగ్రెస్‌తోనే బడుగు, బలహీన వర్గాలకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ ఎంపీపీ ఆంజిలయ్యగౌడ్, వెంకటయ్య గౌడ్, కనకం మొగులయ్య, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

తనిఖీలు పకడ్బందీగా నిర్వహించాలి

- ఎన్నికల వ్యయ పర్యవేక్షణ అధికారి మునిస్ రాజని



నవతెలంగాణ-మర్పల్లి

సరిహద్దు చెక్ పోస్ట్‌ల వద్ద పోలీసులు తనిఖీలు పకడ్బందీగా చేపట్టాలని వికారాబాద్ పరిగి నియోజకవర్గాల ఎన్నికల వ్యయ పర్యవేక్షణ అధికారి మునిస్ రాజని ఆర్ఐఎస్ పోలీసులకు సూచించారు. మండలంలోని కొంషట్‌పల్లి శివారులో ఏర్పాటుచేసిన చెక్‌పోస్టులు శనివారం ఆయన తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిపాలనే ఉద్దేశంతో పోలీసు ఉన్నతా ధికారుల ఆదేశానుసారం చెక్ పోస్టులను ఏర్పాటుచేశారని మద్యం, డబ్బు అక్రమ రవాణా జరగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఆయన పోలీసులకు సూచించారు. నిబంధనలకు వ్యతిరేకంగా డబ్బు మద్యం సరఫరాకు పాల్పడితే ఎంతటి వారైనా చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామన్నారు. వికారాబాద్ జిల్లా డీఎస్పీ నరసింహులు, మోమిన్‌పెట్ సర్కిల్ సీఐ ఆంజనేయులు పాల్గొన్నారు.

చేయి గుర్తుకు ఓటు వేసి మా నాన్నను గెలిపించండి

- వికారాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ కూతురు అనన్య





నవతెలంగాణ-ధారూరు

చేయి గుర్తుకు ఓటు వేసి మా నాన్నను గెలిపించండి అని వికారాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ కూతురు అనన్య ప్రజలను కోరారు. మండల పరిధిలోని శనివారం రాంపూర్, గట్టేపల్లి, గట్టేపల్లి, తండా రుద్రారంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో వివిధ గ్రామాల్లో ఆమె ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ గెలిపే లక్ష్యంగా ప్రతి కార్యకర్తా పని చేయాలని కాంగ్రెస్ 6 గ్యారంటీలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మాజీ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-కొడంగల్



కొడంగల్ మండలంలోని అంగడి రైచూర్‌కు చెందిన పలు వురు, దౌల్తాబాద్ మండలంలోని దేశాయిపల్లి, ఇండాపూర్ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ వార్డ్ సభ్యులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్జీ తిరుపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తిరుపతిరెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దౌల్తాబాద్ మండలాధ్యక్షులు వెంకట్‌రావు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బోడి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-కొడంగల్

కొడంగల్ మండలంలోని అంగడి రైచూర్‌కు చెందిన పలువురు, దౌల్తాబాద్ మండలంలోని దేశాయిపల్లి, ఇండాపూర్ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ వార్డ్ సభ్యులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్జీ తిరుపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తిరుపతిరెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దౌల్తాబాద్ మండలాధ్యక్షులు వెంకట్ రావు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బోడి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్న టీఆర్ఆర్



నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని పాలేపల్లి, ఐనాపూర్, మోత్కూర్, బాసుపల్లి, నాచారం, గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేసి ఓట్లను జిల్లా డీసీసీ అధ్యక్షుడు కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అభ్యర్థించారు. గడప గడపకూ కాంగ్రెస్ 6 గ్యారంటీలను వివరిస్తూ కాంగ్రెస్ హస్తం గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయా గ్రామాల్లో గడపకు తిరిగి ఎన్నికల ప్రచారం చేసి కాంగ్రెస్ 6 గ్యారంటీ పథకాలను ప్రజలందరికీ వివరించారు. పరిగి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేద్దా మని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ మండలాధ్యక్షులు, పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు తదితరుల్గున్నారు.

మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఆశీర్వదించండి



- గ్రామంలో ఇంటిటికి ప్రచారం
- కాంగ్రెస్ మండలాధ్యక్షులు వెంకటేశం

నవతెలంగాణ-బంట్వారం

మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్‌కు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు వెంకటేశం ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో గడపగడపకూ తిరుగుతూ కాంగ్రెస్ 6 గ్యారెంటీ లా మేనిఫెస్టో చదివి వివరించారు. ఆయన మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ కాం గ్రెస్‌కు ఓటు వేసి నియో జకవర్గం అన్ని రకాలుగా అభివృద్ధి చెందడం గడ్డం ప్రసాద్ కుమార్‌కే సాధ్యం అంటున్నారు. కార్యక్రమంలో నాయకులు, అలంపల్లి శ్రీనివాస్, వెంకటేశం, శివకుమార్, ప్రభాకర్, కార్యకర్తలు, అభిమానులున్నారు

ప్రజల రక్షణ కోసమే పోలీసు వ్యవస్థ



- స్వేచ్ఛాయుతంగా ఓటు ఉపయోగించుకోవాలి
- ఎన్నికల్లో ఎవరూ ప్రలోభావాలకు గురికావద్దు
- అత్యవసరమైతే 100 డైల్ చేసి సమాచారం ఇవ్వాలి

తాండూరు డీఎస్పీ శేఖర్ గౌడ్

ప్రజారక్షణ కోసమే పోలీసు వ్యవస్థ ఉందని ఎవరూ ఎన్నికల్లో ప్రలోభావాలకు గురికాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని తాండూరు డీఎస్పీ శేఖర్ గౌడ్ అన్నారు. శనివారం తాండూరు మండలం కరణ్‌కోటలో ఎస్సై మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో తాండూర్ రూరల్ సీఐ రాంబాబుతో కలిసి గ్రామంలో ఫుట్ మార్చ్ నిర్వహించారు. వారు మాట్లాడుతూ. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమైందని స్వేచ్ఛాయుత వాతావరణంలో ఆ హక్కును ఉపయోగించుకోవాలన్నారు. ఎవరూ ప్రలోభావాలకు లొంగకూడదని ఏదైన సమ స్యుంటే పోలీసులకు లేదా 100 డైల్‌కు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో పెద్దముల్ ఎస్సై కాశీనాథ్, యాలాల ఎస్ఐ అరవింద్, కరణ్ కోట ఎస్సై విమల, పోలీస్ ఇబ్బంది ఉన్నారు.

విద్యార్థి దశలోనే విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి





- మంచాల సీఐ కాశీవిశ్వనాథ్
- జపాల్ పాఠశాలలో విద్యార్థులకు ఐడీ కార్డులు పంపిణీ

నవతెలంగాణ-మంచాల

విద్యార్థులు విద్యార్థి దశలోనే విజ్ఞానాన్ని తెలుసుకుని, ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను సమగ్రంగా అర్థం చేసుకుని, బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని మంచాల సీఐ కాశీవిశ్వనాథ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని జపాల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఐడి కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడుతూ సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రతి విద్యార్థి మంచి విషయాలు తెలుసుకుంటూ ఉన్నత స్థాయికి ఎదిగేలా కృషి చేయాలన్నారు. సెల్‌ఫోన్ల ద్వారా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటం, అశ్లీల చిత్రాలు చూడటం, అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం చేయకూడదని సూచించారు. ఏ చిన్న పొరపాటు చేసినా తదనంతరం జరిగే పరిణామాలు మన జీవితాన్ని అస్తవ్యస్తం చేస్తాయన్నారు. కావున ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయిలో సన్మార్గంలో నడవాలని, జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా అమ్మాయిల పట్ల, తల్లిదండ్రుల పట్ల గౌరవంగా వ్యవహరించాలని తెలిపారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించే వారందరూ హెల్మెంట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఇష్టంగా చదువుకుని, ఉన్నత స్థాయి లక్ష్యాలను ఎంచుకుని భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమావత భీమ్లా నాయక్, ఎస్ఐ రవినాయక్, ఉపాధ్యాయులు జయ నంద, లక్ష్మణ్, పుణ్యవతి, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన మీసాల లక్ష్మినివాస్



నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని లింగరావుపల్లి గ్రామానికి చెందిన బీఎస్ఎస్‌వో వ్యవస్థాపక అధ్యక్షులు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మీసాల లక్ష్మినివాస్ శనివారం హైదరాబాద్ లోని కల్వకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి గుర్కా జైపాల్ యాదవ్ నివాసంలో, ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతోపాటు తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ ఇన్‌చార్జి గోలి శ్రీనివాస్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్, జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్, ఎంపీపీ తిరుమని నిర్మల శ్రీశైలంగౌడ్, ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్‌యాదవ్‌లు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎస్ఓ రాష్ట్ర కార్యదర్శి అనిల్ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మీసాల వంశీ, హైదరాబాద్ ఇన్‌చార్జి క్రాంతి కుమార్, శివకృష్ణ, దేవదాస్, సుశాంత్, కిషన్ పాల్గొన్నారు.

'తల్లోజీ ఆచారి గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి'

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని హర్యానాయక్ తండా గ్రామపంచాయతీకి చెందిన సూర్యనాయక్ తండాలో ఎమ్మెల్యే అభ్యర్థి తల్లోజీ ఆచారి గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని బీజేపీ జిల్లా కార్యదర్శి శానమోని పాండు ప్రసాద్ అన్నారు. శనివారం వివిధ పార్టీలనుంచి యువకులు బీజేపీలో చేరారు. అనంతరం వైఎస్ఆర్ సీపీ నుంచి వీరన్నపల్లి గ్రామస్తులు ఉద్యమాల ముద్దుబిడ్డ ఎమ్మెల్యే అభ్యర్థి తల్లోజు ఆచారి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు చేరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఆర్యానాయక్, శక్తి కేంద్ర ఇన్‌చార్జిల దుర్గాపురం బాలకృష్ణ, పసునూరి శ్రీకాంత్, ఈసారి బాలకృష్ణ, మధు, బూత్ కమిటీ అధ్యక్షులు పుట్ట నాగరాజ్, బీజేపీ నాయకులు మల్లేష్ నాయక్, తదితరులున్నారు.

ఎస్సీ వర్గీకరణతో మాదిగలకు భవిష్యత్

- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ
- మాదిగల విశ్వరూప మహాసభ కరపత్రాలు విడుదల



నవతెలంగాణ-షాద్‌నగర్

ఎస్సీ వర్గీకరణతోనే మాదిగలకు మంచి భవిష్యత్ ఉంటుందని, ఎస్సీ వర్గీకరణ కోసం తాడోపేడో తేల్చుకునే సమయం ఆసన్నమైందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పెంటనోళ్ళ రవి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించి ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ మహాజన నేత మంద కృష్ణమాదిగ నాయకత్వంలో ఈ పోరాటం అంతిమ దశకు చేరుకున్నదని అన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు కోసం ఈ నెల 11 న హైదరాబాద్‌లో నిర్వహించే మాదిగల విశ్వరూప మహాసభ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో చినోళ్ళ అనంతయ్య మాదిగ, బుర్ర రామచంద్రయ్య మాదిగ, కొంగరా లక్ష్మయ్యమాదిగ, బొబ్బిలి పాండు మాదిగ, నాగభూషన్ మాదిగ ఎర్రోళ్ల సురేష్ మాదిగ,మహేష్ మాదిగ, ఇట్టిఖ్యల రాజు మాదిగ,పెంటనోళ్ళ విజేందర్ మాదిగ, నర్సింహా మాదిగ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సబ్బండ వర్గాలకు న్యాయం

- ఎంపీపీ గౌరవరం పద్మారెడ్డి, వెంకటేశ్వర్లుగౌడ్



నవతెలంగాణ-మాడ్గుల

కాంగ్రెస్‌తోనే సబ్బండ వర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరుగుతుందని ఎంపీపీ గౌరవరం పద్మారెడ్డి, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు యాచారం వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. మండలంలోని పక్కీరతండా, బాలుతండా గ్రామాల్లో స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు , దళితులకు మూడెకరాల భూమి, దళితబంధు, ఎస్టీబంధు, బీసీబంధు, అంటూ పదేండ్లుగా మోసం చేస్తున్నారని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే చేపట్టబోయే పథకాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణ రెడ్డి అధిక మెజార్టీతో గెలిపించేందుకు, ప్రజలందరూ హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవినాయక్, లాలునాయక్, గోరియ్య, హనుమంత్, రాంజా, రాగూర్, వాసు, సంతోష్, మోత్యవాలు బావోజీ, శంకర్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి గౌని సురేష్‌గౌడ్, యాచారం శివ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత



నవతెలంగాణ-షాబాద్

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతోందని ముద్దెంగూడ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య అన్నారు. శనివారం షాబాద్ మండల పరిధిలోని సం కేపల్లిగూడ గ్రామంలో ఎల్లమ్మ, పోచమ్మ దేవాలయల ప్రాంగణంలో హెూమం, ప్రత్యేక పూజలు ముద్దెంగూడ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని జూలపల్లి గ్రామానికి చెందిన కొంగరి మైసమ్మ అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల యువ నాయకుడు గౌతరెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ. 3వేల, జెల్ల ఉదయ్ కిరణ్ రూ.వెయ్యి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నాగయ్య, గోవర్ధన్, నాయకులు జంగయ్య, పాష ,మణికంఠ, రమేష్, కృష్ణయ్య, అనిల్, రామచంద్రి, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి సేవకుడిగా పనిచేస్తా

- కల్వకుర్తి బీజేపీ అభ్యర్థి తల్లోజు ఆచారి



నవతెలంగాణ-ఆమనగల్

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తనను ఆశీర్వదించి గెలిపిస్తే సేవకుడిగా పనిచేస్తానని కల్వకుర్తి అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి తల్లోజు ఆచారి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం నియోజకవర్గంలోని ఆమనగల్ కడ్తాల్ మండలాలతో పాటు ఆయా గ్రామాల్లో స్థానిక నాయకులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మరోసారి మోసగిం చేందుకు మీముందుకు వస్తున్న వివిధ పార్టీల నాయకులకు తమ అమూల్యమైన ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు సూచించారు. నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా గత 35 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటాలు చేస్తున్న తనను ఒకసారి ఎమ్మెల్యేగా అవ కాశం కల్పించాలని వేడుకున్నారు. ప్రచారంలో భాగంగా గ్రామాలతో పాటు కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఆచారి సమక్షంలో బీజేపీలో చేరారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు కండె హరిప్రసాద్, తాలూకా కోకన్వినర్ గోరటి నర్సింహ, జిల్లా నాయకులు సాయిలాల్ నాయక్, రెడ్యా నాయక్, జంగం వెంకటేష్, కేకే శ్రీను, మండల అధ్యక్షులు మాన్య నాయక్, లక్ష్మణ్ రావు, శ్రీకాంత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రచారం

నవతెలంగాణ-ఆదిభట్ల

ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని ఎంపీ పటేల్‌గూడ గ్రామంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో శనివారం ఆరు గ్యారెంటీ పథకాలపై ఇంటింటికీ తిరిగుతూ ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మెట్టు అశోక్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. అంతకు ముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, దేవేందర్ , కామాండ్ల వెంకటేష్, పొట్టి కల్యాణ్ , పాతూరి భాస్కర్, కార్యకర్తలు పాల్గొన్నారు .



నవీన్ రెడ్డికి కాంగ్రెస్‌ను విమర్శించే హక్కులేదు

- జడ్పీటీసీగా కాంగ్రెస్ గెలిపిస్తే నీ పదవిని బీఆర్ఎస్‌కు తాకట్టు పెట్టావు
- నవీన్ రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్ శ్రేణులు



నవతెలంగాణ-షాద్‌నగర్

నవీన్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీని కానీ, వీర్లపల్లి శంకర్‌ను కానీ విమర్శించే హక్కు లేదని కాంగ్రెస్ నేతలు రఘు, పీసీసీ సభ్యులు మహమ్మద్ అలీఖాన్ బాబర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం షాద్‌నగర్ పట్టణంలోని వీర్లపల్లి శంకర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నాగర్ కుంట నవీన్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్‌పై శుక్రవారం రాత్రి చేసిన విమర్శలపై కాంగ్రెస్ పార్టీ ధ్వజమెత్తింది. 28 కేసులు నవీన్ రెడ్డిపై పోలీస్ స్టేషన్లలో నమోదై ఉన్నాయని, ఇందులో 11 కేసులు 420 ఉన్నాయని, 9 కేసులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ ఉన్నాయన్నారు. ఇంకా ఒక హత్యాయత్నం కేసు కూడా ఉందని మీడియాకు వాటి ప్రతులు విడుదల చేసిందని చెప్పారు. ఒక నేర చరిత్ర కలిగిన వ్యక్తి భూ కబ్జాదారుడు నవీన్ రెడ్డి చరిత్ర అందరికీ తెలుసని చెప్పారు. మామిడిపల్లి తన గ్రామ పరిసరాలలో ఎంతమంది భూములు లాక్కున్నాడో ఆధారాలతో సహా చూపెడతామన్నారు. జంగయ్య అనే వ్యక్తికి రెండు లక్షల రూపాయలు అప్పు ఇచ్చి రెండు ఎకరాల భూమిని లాక్కుంటే అతను చనిపోయాడని అతని భార్య న్యాయం కోసం పోరాడుతుందని కాంగ్రెస్ నాయకులు చెప్పారు. ఎమ్మెల్యే అండదండలతోనే పోలీసుల నుంచి తప్పించుకుని తిరుగుతున్నాడని ముందు ఇతనిని అరెస్టు చేయాలని, ఎన్నికలు సజావుగా జరగాలంటే అతనిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. 'కాంగ్రెస్‌కు నవీన్‌రెడ్డికి ఎలాంటి సంబంధం లేదని నవీన్‌రెడ్డి కోన్ కిస్కా గొట్టం' అంటూ తీవ్ర పదజాలాలు ప్రయోగించారు. జడ్పీటీసీగా కాంగ్రెస్ గెలిపిస్తే వైస్ చైర్మన్ పదవి కోసం పార్టీ మారిన స్వార్థపరుడు నవీన్‌రెడ్డి అని విమర్శించారు. మండల స్థాయిలో ఎస్ఐనుంచి మొదలుకుని డీజీపీ దాకా అతనిపై ఫిర్యాదులు చేస్తే అతనిపై అధికార నాయకుల అండదండలతో చర్యలు తీసుకోలేదన్నారని తెలిపారు. ఎమ్మెల్యే అండదండలు అతనికి ఉంటంతోనే నేరస్థుడు జనాల మధ్య బహిరంగంగా స్వేచ్ఛగా తిరగ గలుగుతున్నాడని ఎన్నికల కోడ్‌ను కూడా ధిక్కరించి సమావేశాలు పెట్టి కాంగ్రెస్ అభ్యర్థి శంకర్‌ను బెదిరిస్తున్నారని అన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నవీన్ రెడ్డి అక్రమాలపై ప్రత్యేక విచారణ జరుపుతామని, అతనిపై చట్టరీత్యా చర్య తీసుకునేందుకు ఉపక్రమిస్తామన్నారు. పేదల వద్ద గుంజుకున్న భూములను వారికి అప్పగిస్తామని చెప్పారు. అతని బాధితులు అందరూ ఏకమై అతని నేరాలను వివరించేందుకు సిద్ధంగా ఉన్నారని, అతని ఆగడాలను అడ్డుకునేందుకు కాంగ్రెస్ పార్టీ నడుం బిగించిందని అన్నారు.నవీన్ రెడ్డి మరొక్కసారి కాంగ్రెస్ పార్టీపైన కానీ, వీర్లపల్లి శంకర్ పైన కానీ విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, తిరుపతి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దంగు శ్రీనివాస్ యాదవ్, మాజీ కౌన్సిలర్ అప్పి, బాదేపల్లి సిద్ధార్థ, ఎర్రోళ్ల జగన్, శీను నాయక్, కోన దేవయ్య, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధర్మ సమాజ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం

- టార్చ్ లైట్‌కు ఓటేసి గెలిపించండి : ధర్మసమాజ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అమరేందర్



నవతెలంగాణ-కందుకూరు

కందుకూరు మండల కేంద్రంలో ధర్మ సమాజ పార్టీ కార్యాలయం శనివారం ధర్మ సమాజ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బరిగెల దుర్గాప్రసాద్ మహారాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ధర్మ సమాజ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం అభ్యర్థి గుండ్ర పల్లి అమరేందర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ ధర్మాన్ని రక్షిస్తే, మనల్ని మనం కాపాడుకోవడం జరుగుతుందన్నారు. ధర్మ సమాజ పార్టీ ఎన్నికల ధర్మయుద్ధం ప్రారంభించామన్నారు .90శాతం ప్రజలు అనగానే వర్గాల కు చెందినవారు ఉన్నారన్నారు. మన ఓట్లే మనకు, మన సీట్లే మనకు సాధించుకోవాలన్నారు. తమను ఆదరించి టార్చ్ లైట్ కు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ రాకేష్, మహేశ్వరం మండల ఇన్‌చార్జి మనోహర్ బాలాపూర్, సరూర్ నగర్ ఇన్‌చార్జి రాము కందుకూరు మండల ఇన్‌చార్జి గూడూరు భాస్కర్, జాషువా, మహిపాల్, అంజయ్య, మహేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఎన్నికలకు ప్రతిష్టమైన బందోబస్తు

- సీఐ రామాంజనేయులు
- మేడిపల్లిలో గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో పోలీసుల కవాతు
- ఎన్నికల నియమావళి అందరూ పాటించాలి



నవతెలంగాణ-యాచారం

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పోలీసుల ప్రతిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తామని సీఐ రామాంజనేయులు అన్నారు. శనివారం యాచారం మండల పరిధిలోని మేడిపల్లి గ్రీన్ ఫార్మాసిటీ హైదరాబాద్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఎన్నికల వేళ పోలీసుల కవాతును నిర్వహించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించిన కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల గురించి పోలీసులకు సూచనలు, సలహాలు అందించినట్టు తెలిపారు. ప్రజలంతా ఎన్నికల నియమావళిని పాటించాలని చెప్పారు. చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ప్రజలంతా పోలీసులకు సహకరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వి ప్రసాద్, పోలీస్ కానిస్టేబుల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా మల్‌రెడ్డి రంగారెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని ఆలయంలో పూజలు



నవ తెలంగాణ-యాచారం

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు ఆలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాచారం మండల పరిధిలోని నక్కగుట్టలో ఉన్న శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ అమ్మవారికి మహిళా నాయకురాలు స్వామివారికి పూజలు నిర్వహించారు. ప్రజలంతా మల్‌రెడ్డి రంగారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని స్వామి వారు ఆ విధంగా ఆశీస్సులు అందించాలని వారు వేడుకున్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా నాయకురాలు మల్ రెడ్డి స్నేహ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు జయమ్మ, మాజీ ఎంపీపీ రమావత్ జ్యోతి శ్రీనివాస్ నాయక్, అమృత సాగర్, మస్కు నరసింహ, మంజుల పాల్గొన్నారు.

కారు గుర్తుకే ఓటేసి కిషన్ రెడ్డిని గెలిపించాలి

- మాజీ సర్పంచ్ జిల్లా శోభ రాములు
- నల్లవెల్లి లో ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ-యాచారం

ప్రజలంతా కారు గుర్తుకే ఓటేసి ఎమ్మెల్యేగా నాలుగోసారి మంచిరెడ్డి కిషన్ రెడ్డిని గెలిపించాలని మాజీ సర్పంచ్ జిల్లా శోభ రాములు కోరారు. శనివారం యాచారం మండల పరిధిలోని నల్లవెల్లి లో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలపై ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు వేయాలని కోరారు. గ్రామంలో ఉన్న వృద్ధులు, రైతులు కారు గుర్తును మరువద్దని సూచించారు. ఎమ్మెల్యే కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి ఎంతో జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మాటలకు మోసపోవద్దు

- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- సొంతగూటికి చేరిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆడాల గణేష్



నవతెలంగాణ-యాచారం

నియోజకవర్గంలో కాంగ్రెస్ మాయ మాటలకు ఎవరూ నమ్మి మోసపోవద్దని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి పార్టీ కార్యకర్తలకు, నాయకులకు సూచించారు. శనివారం యాచారం మండల పరిధిలోని మేడిపల్లి గ్రామానికి చెందిన ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆడాల గణేష్ ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ లో సొంతగూటికి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వన దేశంలోనే తెలంగాణ అభివృద్ధిలో ముందుందని చెప్పారు. నియోజకవర్గంలో గులాబీ జెండా శక్తిని ఎవరూ అడ్డుకోలేరని ఆయన తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తాను విజయం సాధిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.